

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

ప్రలోభాలు షురూ..!

- కాలేజ్ స్టాఫ్‌తో కొత్త ఎత్తులు
- బోడుప్పల్‌లో సర్వే పేరుతో ఓటర్ల వివరాల సేకరణ.. ఫోన్ పే,గూగుల్ పే,పేటీఎంలతో ప్రలోభాలు ?
- అడ్డుకున్న స్థానికులు

▸ వివరాలు మెయిన్‌లో..

నగరంలో డ్రగ్స్ సరఫరా..

- ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సీపీ సందీప్ శాండిల్యా

4 లో...

నగరంలో 650 నామినేషన్లు దాఖలు

- 15 నియోజక వర్గాల్లో జోరుగా నామినేషన్లు
- సికింద్రాబాద్‌లో అత్యధికంగా 57 నామినేషన్లు
- కంటోన్మెంట్‌లో అత్యల్పంగా 33
- చివరి రోజు 301 నామినేషన్లు
- నగరంలో 45,36,852 ఓటర్ల నమోదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల పర్వం పూర్తయింది. ఇక 3న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 10న ముగిసింది. ఉదయం 11గంటల నుంచి మొదలైన నామినేషన్ల స్వీకరణ 3గంటల వరకు కొనసాగింది. చివరి రోజు శుక్రవారం నగరంలో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాల్లో చివరి రోజు 301 నామినేషన్లు వచ్చాయి. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీలు, లోకల్ రిజిస్టర్ అయిన పార్టీలతోపాటు స్వతంత్ర్య అభ్యర్థుల నుంచి మొత్తం 650 నామినేషన్లు వచ్చాయి. ఒక్కొక్కరు రెండు నుంచి నాలుగు నామినేషన్ల సెట్లను వేశారు. మొత్తం 438 సెట్లు దాఖలయ్యాయి. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 57 నామినేషన్లు దాఖలుకాగా నాంపల్లిలో 56 నామినేషన్లు వచ్చాయి. ఇక ముషీరాబాద్‌లో 52, మలక్‌పేట్‌లో 47, అంబర్‌పేట్‌లో 40, ఖైరతాబాద్‌లో 44, జూబ్లీహిల్స్‌లో 53, సంతోష్‌నగర్‌లో 37, కార్వాన్‌లో 35, గోషామహల్‌లో 54, చార్మినార్‌లో 31, చాంద్రయాణ్‌గుట్టలో 33, యాకుత్‌పురాలో 54,బహద్దూర్‌పురాలో 24, కంటోన్మెంట్‌లో 33 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇక నగరంలో మొత్తం 45,36,852 ఓటర్లుండగా అందులో 23,22 ,623, పురుషులు, 22,13,902 మహిళా ఓటర్లున్నారు. ట్రాన్స్‌జెండర్లు 327, వృద్దులు 80037 మంది ఉన్నారు. 77,522 మంది కొత్తగా ఈ సారి ఓటు నమోదు చేసుకున్నారు.



సమస్యలపై పోరాడే నాయకున్ని గెలిపించండి

- ముషీరాబాద్ నియోజకవర్గంలో తీవ్రంగా ఉన్న డ్రయినేజీ, రోడ్ల సమస్య
- సీపీఐ(ఎం) నాయకులను అసెంబ్లీకి పంపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి
- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఆర్ వెంకటేష్
- సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద వాకర్సును కలిసిన సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్

4 లో...

ప్రారంభమైన దీపావళి సంబరాలు



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివ రెడ్డి గూడా లోనే విద్యా కిరణ్ హైస్కూల్లో దీపావళి పండుగ సందర్భంగా పండగ ప్రత్యేకతలను విద్యార్థులచే ప్రదర్శించారు.
నవతెలంగాణ-ఘట్కేసర్



సూరారం విశ్వకర్మ కాలనీలోని " స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ "లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు కృషి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- ఎన్నికల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై మేడ్చల్, రంగారెడ్డి, జిల్లాల ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ జనరల్ అబ్జర్వర్లు, రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అధికారులతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, రంగారెడ్డి కలెక్టర్ భారతి హొలికేరి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన చర్యల గురించి, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల కోసం తీసుకున్న చర్యలను అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 28,19,067 ఉన్నారని, వారిలో పురుషులు 14,59,629 ఓటర్లు, స్త్రీలు 13,59,057 ఓటర్లు, థర్డ్ జెండర్ 381 మంది ఉన్నట్టు తెలిపారు. వ్యాప్తంగా 438 లొకేషన్స్‌లో పోలింగ్ స్టేషన్స్ 2,397 ఉండగా వీటిలో అర్బన్ పోలింగ్ స్టేషన్స్ 2,239, రూరల్ పోలింగ్ స్టేషన్స్ 158 ఉన్నాయని తెలిపారు. నూతన ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులను పోస్టు, బీఎల్‌ఓల ద్వారా ఓటరుకు చేర్చుతున్నట్టు చెప్పారు. ఐదు నియోజకవర్గాల్లోనూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ఆ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకుని ఆయా నియోజకవర్గాల ఆర్‌ఓ లకు ఈవీఎం, వీవీపాట్, సీయూ లను అందిస్తామని తెలిపారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనుమతుల జారీలో ఆలస్యం జరగకుండా చూడటంతోపాటు ఉల్లంఘనలపై కూడా త్వరితగతంగా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులను స్వీకరించేందుకు వీలుగా ఐడీఓసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్ఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ బృందాలు తక్షణం

▸ మిగతా 8 లో

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

ఆదివారం | నవంబర్ 12 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపు కోసం కార్యకర్తలు పాదయాత్ర

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అఖండ విజయంతో గెలుపొంది ముఖ్యమంత్రి కావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ భారీ మెజారిటతో విజయం సాధించాలనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్ మెట్ డివిజన్ నాగమయ్య కుంట నుంచి యాదగిరిగుట్ట దేవస్థానం వరకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్రను యువ నాయకులు యువ నాయకులు ముఠా జయసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాసరెడ్డి, రాజేష్, హరీష్, ప్రవీణ్ రాజ్,



హస్లం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ సుపరిపాలన కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రజలు కాంగ్రెస్ సుపరిపాలన కోరుకుంటున్నారని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో శనివారం నియోజకవర్గంలోని రామ్ నగర్ డివిజన్ ఎస్ఆర్టి కాలనీ కృష్ణానగర్ అంబేద్కర్ నగర్ చర్చి గల్లి అబ్బు సాయి కాంప్లెక్స్ క్రిస్టియన్ గల్లి పహాడీ దర్గా ఎస్ ఆర్ కె నగర్ తదితర బస్తీల్లో అంజన్ కుమార్ యాదవ్ కార్యకర్తలు నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారని, కాంగ్రెస్ సుపరిపాలనకై వేచి చూస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతూ బిఆర్ఎస్, బీజేపీ నాయకులను తరిమి కొడతారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సం స్థలు కొమ్ము కాస్తూ సామాన్య ప్రజలను కార్మికులను తీవ్ర మానసిక శోభకు గురి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కేవలం కార్యకర్తలకు మాత్రమే వర్తింపజేస్తూ పేదవారిని విస్మరిస్తుందన్నారు. పథకాల పేరున కమిషన్లు దండుకునే బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభు త్వాన్ని అంతమొందిస్తూ



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ,టిల్లు యాదవ్, కల్పనా యాదవ్ ,అంజి యాదవ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- గోల్నాక డివిజన్‌లో ఎన్నికల ప్రచార పాదయాత్ర

నవతెలంగాణ-అంబర్ పేట

సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు.శనివారం గోల్నాక డివిజన్ సంజయ్ గాంధీ నగర్,ల`క్కి జైల్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార పాద యాత్ర నిర్వహించారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాల రూపంలో వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, మూడోసారి సీఎం కేసీఆర్ కావడం ఖాయం అని ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక బస్తీ ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ - ముషీరాబాద్

బీజేపీ వచ్చే శీతాకాల సమావేశాలు మహిళా రిజర్వేషన్ బిల్లు మాదిరిగానే రాజ్యాంగ స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యానగర్ బీసీభవన్‌ల వివిధ కుల సంఘాల నాయకులతో రాజ కీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ



ఎస్టీల వలె బీసీలకు పరిమితి లేకుండా మొత్తం ప్రాజెక్టు వ్యయం 25శాతం సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం కుల జన గణన లేదా అన్ని రంగాలలో సమాన రిజర్వేషన్ కి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎక్స్టెన్షన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలన్నారు. దొరల సామ్రా జ్యంలో బీసీలకు అవకాశం లేకుండా అనగదొక్కే తప్పును సవరించుకోవాలని ఆ పార్టీని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల ద్వారా రాజకీయ లబ్ధి కావాలంటే శీతాకాల సమావేశాలలో మహిళా బిల్లు ప్రవేశపెట్టినట్టే బీసీ చట్టసభ రిజర్వేషన్ పెడతామని ప్రధాని మోడీ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌశిక్, శ్రీనివాస్, వేముల రామకృష్ణ, నందగోపాల్, తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారు చీకట్లు తొలగి, చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు వెలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని కోరారు.



'రాజ్యాంగాన్ని అవమానిస్తున్న నరేంద్ర మోడీకి గుణపాఠం తప్పదు

- మాల మహనాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజ్యాంగాన్ని అవమానిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి త్వరలో జరగబోయే ఎన్నికల్లో గుణ పాఠం తప్పదని తప్పదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు.శనివారం మాలమహానాడు రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ నిర్వహిస్తున్న వర్గీకరణ సభకు నిరసనగా పబ్బతి శ్రీకృష్ణ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చెల్లదని, అది రాజ్యాంగ స్ఫూర్తికి దళితుల ఐక్యతకు తీవ్రంగా నష్టం చేస్తుందని 2004వ సంవత్సరంలో భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ తీర్పునిస్తే దాన్ని కాదని, భారత ప్రభుత్వ సామా జిక న్యాయశాఖ మంత్రులు, సహాయ కేంద్ర మంత్రులు వర్గీకరణ జరగదని, నిండు పార్ల మెంట్ సమావేశాలలో ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు అడిన ప్రశ్నలకు వివ రణ ఇచ్చిన తర్వాత కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగంగా తెలంగాణలో మాల,మాదిగల మధ్య మణిపూర్ లోని కుకీ, మయితేయి తెగల మధ్య జరిగిన హింసను, మారణహెూమాన్ని రగిలిం చుట కోసం ప్రధాని మోడీ, మంద కృష్ణమాదిగ వర్గీకరణ సభ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. మోడీ ప్రధానిగా ఉండి వేలాది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను గుజరాత్ వ్యాపారులకు అమ్మేసిన ఆయన ఎస్సీలకు ఎక్కడ ఏ ప్రభుత్వ సంస్థలలో రిజర్వేషన్లు ఇస్తారో తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. కేవలం డబ్బులు, పద



వుల కోసం మాదిగల ఓట్ల కోసం బీజేపీ మాదిగలను తీవ్రంగా మోసం చేస్తుందని ఆరోపించారు. మాదిగలు మోసపోవ ద్దని, అదే విధంగా బీజేపీలోని మాలలు బయ టకు రావాలని, తెలంగాణలోనే కాదు మొత్తం దేశంలో బీజేపీని ఓడించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయ కులు సంకి ప్రసాద్, అవుట శ్రీనివాస్, వికా రాబాద్ జిల్లా అధ్యక్షులు బి.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన గరిగంటి దంపతులు

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి,పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,మాజీ ఎంపీ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హనుమంతరావు, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సింగిరెడ్డి రోహిన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గంటి దంపతులకు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గరిగంటి రమేష్ శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.తెలంగాణ ఇచ్చింది,తెచ్చింది పార్టీ అని,అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు.పార్టీ లో చేరిన వారిలో గరిగంటి అనుచరులు సిహెచ్ భగవాన్,నాగరాజుగౌడ్ సుమారు 50 మంది పార్టీలో చేరారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్రఐటీశాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ కాంగ్రెస్ నాయ కులు దివంగత ఎస్.బి.మోహన్ రెడ్డి తనయుడు వాసుదేవ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు వాసుదేవరెడ్డి కి పార్టీ కండువా కప్పి సాద రంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ కార్యక్ర మంలో నాయకులు సయ్యద్ అస్లాం, వెంక`ట్రామ్మడ్డి రమేష్‌చారి, నాగులు యాదవ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీ నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ బిజెపి కార్యకర్తలు నాయ కులతో కలిసి ముషీరాబాద్ బిజెపి అభ్యర్థి పూసరాజు డివిజన్ లో పలు బస్తీల్లో పాద యాత్ర నిర్వహించారు. పూసరాజు మాట్లాడుతూ. గాంధీనగర్ డివిజన్ ప్రజలు పూర్తి మద్దాత్తుతో బిజెపి కి ఓటు వేసి తన గెలుపుకు ముఖ్య భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కంచుకోట అని ప్రజలు తమ వైపే ఉన్నారు. తప్పక విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ పాదయాత్రలో యువ నాయకులు .వినయ్ కుమార్ ,సీనియర్ నాయకులు టి.గోపాల్ , శ్రీకాంత్, రాజు ,ముత్యాలు, బిజెపి చంటి ,ఎం.ఉమేష్, కృష్ణ ప్రసాద్ గారు,ఆకుల సురేందర్,నర్సింహ, శ్రీనివాస్,సాయి కుమార్, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధితో అక్షిత మృతి

అంత్యక్రియాలకు ఆర్థిక సాయం చేసిన డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్ నగర్

సంతోష్‌నగర్‌లో నివాసముండే శ్రీనివాస్‌గౌడ్ కూతురు అక్షిత డెంగ్యూ వ్యాధితో గత కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన ఘటన జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో చోటు చేసుకుంది. స్థానికుల ద్వారా సమా చారం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ వెంటనే అక్కడికి చేరుకొని అక్షిత మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్ అక్షిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందిస్తాం

- కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క వ్యక్తికి అందేలా చర్యలు తీసుకుంటామని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్లోని ఐడిహెచ్ కాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటనీలిమ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులకు కనీసం పింఛన్లు కూడా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బన్సీలాల్‌పేటలోని దళితవాడలు ఇప్పటికి ఆధునిక సౌకర్యాలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. అపార్టుమెంట్‌లో సౌక ర్యాలు ఉన్న. బస్తీలలో ఎందుకు వాటిని కల్పించడం లేద ని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ పార్టీతోనే దళిత బీసీల్లు బహుజనుల అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్‌తోనే వారికి సామాజిక న్యాయం లభిస్తుందని, అన్ని సమస్యలకు పరిష్కారం కాంగ్రెస్ గెలుపుతోని లభిస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బన్సీ లాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు రమేష్, శ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎస్ఆర్‌టీనగర్, బాబాసైలెనినగర్, బంజారానగర్, బోరబండ డివిజన్‌లోని కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజరుద్దీన్ గడపగడప వెళ్లి పాద యాత్ర నిర్వహించారు. పలువురు మహిళలు యువకులు శనివారం అజారుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం డివిజన్‌లోని పలు కాలనీవాసులు పలు సమస్యలతో బాధప డుతు న్నామని, అజారుద్దీన్ దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని, వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని, మీ మధ్యనే ఉంటానని అందరికీ అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. బోరబండ లోని ప్రజలకు చాలా సమస్యలు ఉన్నాయని, వాళ్లకి డబల్ బెడ్ రూమ్ కూడా రాలేదని, అభివృద్ధి కూడా ఏమి జరగలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో గౌస్ సుల్తాన్ రఫిక్ యాదయ్య ఇమ్రాన్ కృష్ణవేణి మన్సూర్ శ్రీనివాస్ షరీఫ్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్





- జూబ్లీహిల్స్ ఏసీపీ కట్ట హరిప్రసాద్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ ఏసీపీ కట్ట హరిప్రసాద్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో పలువురు రౌడీషీటర్లకు జూబ్లీహిల్స్ ఏసీపీ కట్ట హరిప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలవేల రౌడీ షీటర్లు ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దని అలా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు వినియోగించుకోవాలన్నారు, జూబ్లీహిల్స్‌లోని ఎల్లారెడ్డిగూడ, హబీబ్‌ఫాతిమానగర్ , సంజయ్ నగర్, బోరబండ పంకాఏరియా, శ్రీరామ్ నగర్, జవహర్ నగర్ ప్రాంతాలోని ప్రతి రౌడీషీటర్లపై నిఘా పెట్టాలన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీషీటర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన , వారి స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద అమీర్‌పేట డివిజన్ బాపునగర్‌కు చెందిన సుమారు 50 మంది మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ తొమ్మిది న్నర సంవత్సరాలలో అసలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని, సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కూడా గతంలో ఎన్నడు లేని విధంగా, ఎవరు ఊహించని స్థాయిలో ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుల సహకారంతో చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. తనకంటే ముందు ఇక్కడి నుండి గెలిచి ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతమైన పదవులలో ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. బాపూనగర్‌లో కూడా ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే వారని, తాము వచ్చిన తర్వాతనే అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలో బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేసి ప్రజల ఇబ్బందులను చాలా వరకు దూరం చేశామని చెప్పారు. 40 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఏం చేయలేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏదో చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తీసుకొచ్చారో స్థానిక బీజేపీ నాయకులు చెప్పగలరా? అని ప్రశ్నించారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని, తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

కాంగ్రెస్ పార్టీకి చెందిన విశాల్ జాదవ్, మనోజ్ రాథోడ్, రాజేందర్ జాదవ్‌ల ఆధ్వర్యంలో 10 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బాపూనగర్ బస్తీకి చెందిన మరో 35 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బాపూ నగర్ అధ్యక్షుడు హరిసింగ్, కిషన్ సింగ్, మాజీ అధ్యక్షుడు రాకేష్ జాదవ్, నాయక్, మదన్ సింగ్, గోపీచంద్ లాల్ సింగ్, రాములు, వినోద్, లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి టీడీపీ నేతల మద్దతు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ అజారుద్దీన్‌ను జూబ్లీహిల్స్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అజారుద్దీన్‌కు పూర్తి మద్దతును ప్రకటించారు. కాసరనేని కిషోర్ కుమార్, వైవిరావు, కాజవెంకటరమణ కుమార్, వీరమాచినేని రత్నాకర్, తుమ్మల ఉమ, శాంతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సేవతోపాటు సమానత్వం స్వేచ్ఛ ఉంటుంది : ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సేవతోపాటు సమానత్వం స్వేచ్ఛ అన్నింటికి తాను మద్దతు ఇస్తా నని కలవడానికి పరిష్కను అడ్డుగోడలు తన వద్ద ఉండవని నియోజ కవర్గ ప్రజల సంక్షేమం తన ముఖ్య లక్ష్య మని కాంగ్రెస్ పార్టీ ఖైరతా బాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ డివి జన్‌లోని 18 బస్తీలు, అలాగే బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్ నగర్, హిమాయత్ నగర్ డివి జన్లలో ఆమె పర్యటించి కాంగ్రెస్ పార్టీ ప్రకటి ంచిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పద్ధతి కాంగ్రెస్‌ది కాదని, 6 గ్యారంటీలు ప్రజలకు అందజేయడమే తమ లక్ష్యమని ఆమె తెలిపారు. పాస్టర్లు ఆమెను ఆశీర్వదించి విజయాన్ని ఘన విజయంగా పొందాలని సూచిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థి లోకం మహిళలు ప్రచారంలో భాగస్వాములు అయ్యారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియో జకవర్గ రహమత్ నగర్ డివిజన్ కార్మికనగర్‌కు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్‌ని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ యూత్‌ని అన్నీ విధాలా ప్రోత్సహిస్తుందని, ఎస్పిఆర్‌హిల్స్‌లో 8ఎకరాలలో గ్రౌండ్ నిర్మించారని, ప్రతి సంవత్సరం యువత కోసం టోర్నమెంట్లు నిర్వహించి యువతలో ప్రతిభను గుర్తుంచి బహుమతులు అందజేస్తున్నట్లు తెలి పారు. గత ప్రభుత్వాలు హయాంలో డివిజన్‌లో టి సమస్యలు తీవ్రంగా ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో శాశ్వత పరిష్కారం చేసినట్లు తెలిపారు.గోపీనాథ్ మాట్లాడుతూ, యువత అందరు తప్పని సరిగా ఓటు హక్కుని వినియోగిం చుకోవాలని దేశానికి ఈ యువత ఎంతో అవసరమని, సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్సర్, సోను, మొహమ్మద్, రాజు, శ్రీను, వసం అండ్ మిత్ర బృందం తధితరులు పాల్గొన్నారు.

షేక్‌పేట డివిజన్‌లో



జూబ్లీహిల్స్ నియోజకవర్గ షేక్‌పేట డివిజన్ వినోభానగర్ ఫేజ్-2 కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్‌రెడ్డి అధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి సత్య నారాయణ, రాజు విజయం, రాజేష్, మహేష్, విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరు లుకు మాగంటి గోపీనాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ, షేక్‌పేట డివిజన్‌ను చాలా అభివృద్ధి చేశామని, అందరు తప్పని సరిగ ఓటు హక్కుని తప్పనిసరిగా వినియో గించు కోవాలన్నారు. ఈ కార్యక్రమ లో డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, సయ్యద్ సజ్జద్, వీరేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | నవంబర్ 12 2023 | www.navatelangana.com

నగరంలో డ్రగ్స్ సరఫరా

ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను నార్కొటెక్, అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 30వేల విలువగల 1464 డ్రగ్స్ మాత్రలు (సైకోట్రోపిక్ డ్రగ్స్)లతోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం



బంజారాహిల్స్‌లోని సీసీసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర సీపీ సందీప్ శాండిల్యా తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన బీ.ఉపాధ్యాయ, కిషన్ విట్టల్ రావులు బీదర్‌లో ఘరానా నేరస్తులు. సులువుగా డబ్బులు సంపాదించాలని డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న నార్కొటెక్ పోలీసులు నిందితులపై ప్రత్యేక నిఘా వేశారు. బీదర్ నుంచి సైకోట్రోపిక్ డ్రగ్స్ తీసుకొచ్చినట్టు సమాచారం అందుకున్న నార్కొటెక్ పోలీసులు అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. సైకోట్రోపిక్ డ్రగ్స్ మాత్రల రూపంలో ఉంటాయని సీపీ తెలిపారు.

సికింద్రాబాద్ బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ, కార్మిక విభాగాల నేతలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు, వివిధ ఆటో యూనియన్ల నేతలు కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి, పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఆయన అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు అఫ్జల్, షబ్బీర్, చంద్ర శేఖర్, జహంగీర్, కలీం తదితరుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు మునావర్ వారాసిగుడా అక్బర్ హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. మైనారిటీలకు తగిన ప్రోత్సాహం, అండదండలు అందిస్తామన్నారు. సికింద్రాబాద్‌లో తమ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, వివిధ పార్టీ ల నుంచి సైతం బీఆర్ఎస్‌లోకి చేరేందుకు నేతలు మొగ్గుచూపడం ఆనందాన్ని కలిగిస్తు ందన్నారు. పార్టీలో చేరిన నే తలు మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో నిలుస్తూ, వారిసాధక బాధకాలు పట్టించుకొనే పద్మారావుగౌడ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నా మని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ కంది శైలజతో పాటు సీనియర్ నాయకులు సుంకు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే నాయకున్ని గెలిపించండి

- సీపీఐ(ఎం) గ్రేటర్ రిజర్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఆర్.వెంకటేష్



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రజా సమస్యలపై పోరాడే నాయకుని గెలిపించండి అని సీపీఐ (ఎం) పార్టీ గ్రేటర్ రిజర్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఆర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్ శనివారం సిటీ కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు ఆర్.వెంకటేష్‌తో కలసి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాకర్సును కలిసి తన గెలుపు నకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసే సీపీఐ(ఎం) పార్టీ నాయకులను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలు ఇట్టే పరిష్కారమవుతాయన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం లో డ్రయినేజీ, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యలపై పాలకులు కనీసం స్పందిం చలేదని కమిషన్లు దండుకోవడానికి అరకొర పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించలేదని తెలిపారు. ప్రతి ఒక్క పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉపాధి కల్పించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జి.రాములు కే.రమేష్ స్కైలాబ్‌బాబు, సైదులు, జై.శ్రీరాములు, కృష్ణ ప్రసాద్, శంకర్, లక్ష్మి, చెన్నయ్య, కె వీరయ్య, సుందరయ్య పార్కు ఆకర్ష అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

ఆదం సంతోష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం తార్నాక డివిజన్ లాలపేట, బడి మసీదు, శాంతి నగర్, లిల్లీ మోడల్ స్కూల్, పోచమ్మ టెంపుల్ , వాటర్ ట్యాంక్ శాంతినగర్ ఎక్స్‌రోడ్ ప్రాం తాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఆదం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఏ గడపతట్టినా ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసారని, ఇప్పుడు ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఏ గల్లీక్షిల వెళ్లినా, ఏ గడప తట్టినా ప్రజలు జై కాంగ్రెస్ అంటున్నారని పేర్కొన్నారు. ఓడిపోతామనే భయంతో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ ఖాళీ అయ్యిందని సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నారని కానీ కారు గాలి పోయిందని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో షాడో కార్పొరేటర్లతో పరిపాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యం ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీర్, హర్షద్, టిప్పు, యాదుల్ల,ఖాజా, అబీద్, జాన్ బై, ఖాదర్, అయాన్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నడవాలి.. లేదంటే చర్యలు

మౌలాలి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కనుకుల రామకృష్ణరెడ్డి

నవతెలంగాణ-ఓయూ



దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయించే వారు ఫైర్ సేఫ్టీ అధికారులు సూచించిన నియమాలను నిబంధనలు పాటించాలని మౌలాలి స్టేషప్ ఫైర్ ఆఫీసర్ కనుకుల రామకృష్ణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళిని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోసాలతో ఘనంగా జరుపుకోవాలని అలాగే కొన్ని జాగ్రత్తలు కూడా పాటించాలని ఆయన అన్నారు. ఓయూ, లాలపెట్, లాలగూడా పరిధిలో ఇప్పటి వరకు 35 ఎన్ఓసిలు, హబ్సి గూడాలో 03 దుకాణాలకు అనుమతి ఇచ్చామని, మళ్ళీ బాణసంచా దుకాణాలు పరిశీలిస్తామని నిబంధనలు పాటించకపోతే, సమస్యాత్మక ప్రాంతాల్లో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఓసి రద్దు చేస్తామన్నారు. షాప్‌షాప్‌కు మధ్య 3మిటర్స్ దూరంగా పాటించాలని, ప్రతిషాప్‌లో 2ఫైర్ పరిక రాలు, 2వాటర్ డ్రమ్స్, వాటర్‌ను, ఇసుక బకెట్స్‌ను ఉంచాలని సూచిం చారు. ఇది తప్పనిసరి పరిస్థితుల్లో ఉండాలని సూచించారు. షాప్స్ లాలో ఉపయోగించే విద్యుత్ వైర్స్ ఐఎస్ఐ బ్రాండ్‌నే వాడాలని, ఒకొక్క షాప్‌లో 4కు మించి ఉండరాదని గుంపులు గుంపులుగా ఉండరాద న్నారు. ఓపెన్ ల్యాండ్స్‌లోనే షాప్‌లు పెట్టుకోవాలన్నారు.

శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలి

ప్రొ. గాలి వినోద్‌కుమార్ డిమాండ్

నవతెలంగాణ-ఓయూ



షెడ్యూల్ కులాల్లో వెనుకబడిన మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం షెడ్యూల్ కులాల ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ ముఖ్యమని డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ఆమోదించి బీజేపీ తన చిత్తశుద్ధిని చాటు కోవాలని ప్రొ.గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తార్నాకలోని తననివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అధికరణ 341ని సవరించి దేశవ్యాప్తంగా లేదా 371 డి సవరించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం తీసుకురావాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి వర్గీకరణ బిల్లును ఆమోదించి పార్లమెంటులో చట్టం చేయాలని ప్రొ.గాలి వినోద్ కుమార్ ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆదంకు ఆటో డ్రైవర్స్ మద్దతు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం కాం గ్రెస్ అభ్యర్థి అదం సంతోష్‌కు శనివారం వివిధ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయ కులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్ద తును తెలియజేశారు. ఈ సంతోష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తను గెలిస్తే ఆటో డ్రైవర్స్ హక్కుల కోసం కృషి చేస్తానని తెలిపారు.

నూతన జిల్లాల అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఎస్ఎఫ్(స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు చాగం టి రాజేష్ అండ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి వినోద్, నాగయ్యలు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ భువనగిరికి మల్లారెడ్డిని, నల్గొండకి చందన్‌రెడ్డి, హైదరాబాద్ అన్వేష్‌ని, వికారాబాద్‌కు ఆకాశ్‌ను నియ మించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ అనేది నిజమైన క్రీడాకారులను గ్రామస్థాయిలో టాలెంట్ ఉన్న క్రీడాకారులకు అవకాశాలు రావా లని, అవినీతి క్రీడలలో రూపుమాపాలని,రాష్ట్రస్థాయిలో వ్యాయామ విశ్వవిద్యాలయం ఏర్పాటు చే



యాలనే ఉద్దేశంతో ఎస్ఎస్ఎఫ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్య త్తులో చేసే కార్య చరణ కూడా అమలు చేసి ప్రతి ఒక్క రూ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఎస్ఎస్ఎఫ్‌కు గుర్తింపు తీసుకురావాలని ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికిఓయుఎస్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ గణేష్, జనరల్ సెక్రెటరీ ప్రసాద్, సురేష్,దిలీప్, నరేష్ అచ్చుత్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి మీ కష్టాలు తీర్చుకోండి



▸ **వాణీ మైనంపల్లి**

నవతెలంగాణ-మల్కాజిగిరి

నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి తమ కష్టాలు తీర్చుకోవాలని ఎమ్మెల్యే సతీమణి మైనంపల్లి వాణీ అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు మద్దతుగా అయన సతీమణి మైనంపల్లి వాణి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలని వాసులు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బికే శ్రీనివాస్, అంటోని, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బండి రమేష్‌ను గెలిపించాలి



▸ **సీపీఐ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జీ సామల వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హస్తం గుర్తుకు ఓటు వేసి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్‌ని గెలిపించాలని సీపీఐ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జీ సామల వెంకట్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మనిషి ఆదాయం పెరిగిందని ప్రచారం చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రతి మనిషికి సంవత్సరానికి రూ.3.18 లక్షల ఆదాయం వస్తుందని, అయితే ప్రతి నెలకు రూ. 26500 రావాలి ఆలెక్కన నెలలో 26 పని దినాలు లెక్కిస్తే రోజుకు రూ.1000లు రావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన ప్రకారం ప్రతి ఇంట్లో నలుగురు ఉంటే ఒక్క లక్ష ఆరు వేలు ప్రతి నెలకు రావాలన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ చెప్పింది నిజమని నమ్మితే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రతినెలకు రూ. 26.500 రాని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, రోజు కూలీలు, భవన నిర్మాణ కూలీలు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేయండి : మర్రి



నవతెలంగాణ-మల్కాజిగిరి

అధికార పార్టీకి ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని బీఆర్ఎస్ అసెంబ్లీ, అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి నియోజకవర్గం 139 డివిజన్ ఈస్ట్ ఆనంద్ బాగ్ పరిధిలోని అనంత సరస్వతి నగర్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ శికా ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మర్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి అభివృద్ధి పథకాలను ఇచ్చిన ఘనత మన కేసీఆర్‌దే అని కొనియాడారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి TelanganaCM KCR సర్కారు నేడు దేశ చరిత్రలో నగరాలలో వేగవంతమైన నగరంగా ప్రభావశీల ప్రాంతంగా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ఐటి రంగానికి తలమానికంగా అభివృద్ధి చేసుకున్నాం అని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కొరకు నూతన సంక్షేమ పథకాల కొరకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆకుల నరసింహారావు, అనంత సరస్వతి, కాలనీ ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు



▸ **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడ సమతానగర్‌లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్‌లోని ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడకు చెందిన బీజేపీ పార్టీ నాయకులు అబ్దుల్ బాకీ తన వంద మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ప్రతీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి



▸ **మైనంపల్లి హన్మంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇప్పటి వరకూ తాను మల్కాజిగిరిలో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలే కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ఆ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ ఎన్నికల్లో తనకి మద్దతు ఇచ్చి గెలిపిస్తే మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తానన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, నాయకులు సతీష్ కుమార్, సంతోష్ రాందాస్, రఘుయాదవ్, ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, శివాజీ, రాజారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి: కార్పొరేటర్



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు.శనివారం ఆమె ఓల్డ్ ఆల్వాల్ పరిసర కాలనీలలో గడపగడపకు వెళ్లి,కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,బిఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజల ఆశీ స్సులు ఉన్నంత వరకు మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి అడ్డుకో లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి అల్వాల్ డివిజన్ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతోనే మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి బిఆర్ ఎస్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు శ్రీనివాస్, జార్జ్, రాజేందర్, రామకృష్ణ, జామ నాగరాజు, డోలి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

అఖండ మెజార్టీతో గెలిపించండి



▸ **మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం ప్రతాప్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని, శ్రీ నిలయ ఎంక్లేవ్లో, కాలనీ వాసులతో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు,పెద్దలు, కె.యం. ప్రతాప్ సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించి పరిష్కరించమన్నారు. గతంలో కాలనీలో యుజీడీ లైన్లు, సీసీ రోడ్డు, తదితర పనులను చేయించానన్నారు. అధికారం శాశ్వతం కాదన్నారు. పదవి ఉన్నా లేకున్నా, అభివృద్ధి పనులను చేయిస్తానన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉంటానన్నారు. కావున ఈనెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో, చేతి గుర్తుకు ఓటు వేసి, కోలన్ హన్మంత్ రెడ్డిని, అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గోలి రమేష్, పురుషోత్తం, శ్రీ నిలయ కాలనీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం : మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

త్వరలో మల్కాజిగిరి నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం ఆయన నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మహబోది ఫంక్షన్ హాల్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటి పథకాలతో త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, ప్రతి ఒక్కరు మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. తనకు మద్దతు ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే అనంతరం వడ్డెర సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీను, పిట్టల నాగరాజు, చంద్రకాంత్, చంద్రకళ ప్రసాదు, చెన్నారెడ్డి, మహేష్, జాను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

6
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చర్చి గాగిల్లాపూర్ వాసులు వై శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో గాగిల్లాపూర్ పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, చర్చి గాగిల్లాపూర్ వాసులు ప్రదీప్ రెడ్డి, జి.విజయభాస్కర్ రెడ్డి, కె.వినోద్ రెడ్డి, వై థామస్ రెడ్డి, వై స్లీవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజారెడ్డితో పాటు 500 మంది చర్చి గాగిల్లాపూర్ వాసులు కుత్బుల్లాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. నూతన ఇంజనీరింగ్ విద్య సంవత్సరంలో అడుగు పెట్టబోతున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే ఇంజనీరింగ్ నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలకడానికి ద్వితీయ సంవత్సరంలోని విద్యార్థులు ఒకరికొకరు అన్యోన్యంగా ఉండడానికి స్నేహ భావాన్ని పెంపొందించుకోవడానికి ఉద్దేశించిన వేడుక అన్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసం నింపడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, ఆటపాటలు ,డిజె డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ టి.వి రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి , పిఆర్ఓ రవి సుధాకర్, ఏవో డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం : చిల్లా రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సృష్టిలో అన్నదానాన్ని మించిన మహాదానం మరొకటి లేదని ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, లయన్స్ క్లబ్ ఆఫ్ గాంధీనగర్ ఆర్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతినెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం అమావాస్య పురస్కరించుకుని శనివారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్, పంచశీల కాలనీలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్సవ కమిటీ చైర్మెన్ మోతే రాజేశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు, కమిటీ అధ్యక్షులు జింకల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా గత కొన్నేళ్ల క్రితం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సంస్థను స్థాపించి పేదలకు, పేద విద్యార్థులకు, పేద కార్మికులకు, తోచినంతలో కమిటీ నేతృత్వంలో తమవంతు పలు విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాషయ్య, సూర్యనారాయణ, రాములు, సంజీవ్ కుమార్, కండేరావు, స్థానికులు పాల్గొన్నారు.



టీపీసీసీ సెక్రెటరీ సొంటిరెడ్డి పున్నారెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని కుత్బుల్లాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ జ్యోత్స్నా శివారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ఎన్‌టీయుసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

మూడోసారి వివేకానంద్‌ను గెలిపించుకుందాం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోభారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలలో భాగంగా శనివారం బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,చల్లా సుధీర్ రెడ్డి , ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతినగర్ 25వ డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ పార్క్‌లో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ ఎల్లయ్య ,మాజీ ఆల్విన్ ఎంప్లాయిస్ మొహమ్మద్ అబ్దుల్ నబీ, కెవికె కృష్ణంరాజు, సతీష్, సహదేవ రావు, సారయ్య, వారి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, ప్రజాప్రతినిధులు, సభ్యులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేస్తూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు,వివిధ కార్యక్రమాలు వంటివి వివరించారు. ముచ్చటగా మూడోసారి మన ఎమ్మెల్యే కేపీ వివేకానందని గెలిపించుకోవాలని, వారి గెలుపునకు మనమందరం కృషి చేయాలని తెలియజేస్తూ ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటును కారు గుర్తు పై వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

కుర్మ సంఘం సమావేశంలో పాల్గొన్న కొలన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం పరిధిలోని హెచ్ఎంటీ సొసైటీ, షాపూర్ నగర్ మాజీ కార్పొరేటర్ పాల బాలకృష్ణ కుత్బుల్లాపూర్ కురుమ సంగం మాజీ చైర్మెన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుర్మ సంగం సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ కురుమ సంగం సలహా దారులు నార్లకంటి పెంటయ్య, కుత్బుల్లాపూర్ కురుమ సంగం మాజీ అధ్యక్షులు నార్ల కంటి ప్రతాప్, నార్లకంటి దుర్గయ్య, బట్ట నర్సింహా, ఆనంద్, బి.వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ద నోళ్ళ సంజీవ రెడ్డి, దినేష్ పివల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ వినాయక్ నగర్ లో నివాసం ఉండే, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రాజ్యలక్ష్మి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పట్ల హైదరాబాద్ నగర అభివృద్ధికి మంత్రి కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతర శ్రమిస్తున్నారని, వారి శ్రమ నిబద్ధత పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు రాజ్యలక్ష్మి తెలిపారు.

ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సంక్షేమ పాలనా అధిస్తాం..



బండి రమేష్ సతీమణి లకుమా దేవి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సంక్షేమ పాలనా అధిస్తానని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమా దేవి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పద్మావతి నగర్‌లో శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమా దేవి ఇంటింటా సోనియాగాంధీ అందించిన ఆరు గ్యారెంటీ పథకాలను పాదయాత్ర చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజానీకానికి బండి రమేష్ పై ఒక్క నమ్మకం వచ్చిందన్నారు. బంగారు తెలంగాణ పేరు చెప్పి పదేండ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరాచకం నుండి ఈ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దమ్ము ధైర్యం ఉన్నా నాయకుడు పీజేఆర్ తరువాత అంకితం భావ సేవలు చేసి ప్రశాంతమైన పరిపాలన అందిస్తారన్నారు. నా భర్త బండి రమేష్ ను ఎల్ల వేళలు మీ సేవకై వీర తిలకం దిద్ది ప్రజలు కోరిక మేరకు పంపిస్తున్నానన్నారు. కూకట్‌పల్లి ప్రజలు కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసి గెలిపించి అసెంబ్లీ పంపిస్తారని ఆశీంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com



మాజీ కార్పొరేటర్ పాజ్జురి పావని మణిపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కమలానగర్‌లోని సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరి కాయలను సమర్పించారు. అనంతరం మల్లాపూర్‌లో ఉన్న సాధన మెంటల్లీ చాలెంజ్ పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని పరిష్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గత మూడు సంవత్సరాలుగా జన్మదిన కార్యక్రమాలకి దూరంగా ఉన్నప్పటికీ అభిమానంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు షేర్ మనేమ్మ, కుమారస్వామి, వంజరీ ప్రవీణ్, పెంచల సురేందర్ రావు, సింగం రాజు, రాజి రెడ్డి, గుమ్మడి యాకయ్య, హరినాథ్ రెడ్డి, సత్తమ్మ, గొల్ల పద్మ, చిన్నా రావు తదితరులున్నారు.

నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర





- కేసీఆర్‌ది మోసాల చరిత్ర
- అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే
- మల్లారెడ్డి డబ్బు అహంకారాన్ని వదిలించాలి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు

నవతెలంగాణ-బోడుప్పల్

అనేక త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని నమ్ముకున్న వ్యక్తులను, ఉద్యమ కారులను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం పీర్జాదీగూడ కార్పొరేషన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు,తెలంగాణ ఉద్యమకారులు దర్గా సుధాకర్ రెడ్డి (మున్ని),ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జాగతి కన్వీనర్ శేరి సవితా రెడ్డి, మణిరాం నాయక్,మోటే ఐలయ్య లు తమ అనుచరులతో కలిసి సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. ఈ దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలను సైతం కోల్పోయారని అన్నారు. ఈ దేశానికి ప్రదాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న కూడా పదవిని త్యాగం చేసిన చరిత్ర సోనియా గాంధీదని అన్నారు. రెండు సార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న కేవలం ఎంపీగా మాత్రమే కొనసాగి ఏలాంటి మంత్రి పదవులు తీసుకోలేదని అలాంటి వ్యక్తిత్వం కలిగిన రాహుల్ గాంధీని ప్రధానిని చెయ్యాలన్నారు. దానికి బిన్నంగాఉద్యమం పేరుతో సెంటిమెంట్‌తో సీఎం సీటుపై ఎక్కిన కేసీఆర్ నాడు పార్టీ కోసం పనిచేసిన నాయకులను, ఉద్యమ కారులను పక్కనపెట్టి నేడు నోట్ల కట్టలతో వచ్చిన వారికే ప్రాధాన్యతనిస్తూ రాజకీయాలను కమర్షియల్ చేశాడని వాపోయారు.

మల్లారెడ్డి అహంకారానికి - మేడ్చల్ ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం....

ప్రస్తుత మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు మేడ్చల్ ప్రజల ఆత్మగౌరవానికి, మల్లారెడ్డి డబ్బు అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని సుధీర్ రెడ్డి అన్నారు. ఏ రోజు ప్రజలతో సంబంధాలు లేని వ్యక్తి జోకర్ మాటలతో,బ్రోకర్ చేష్టలతో సూటు కేసులతో వచ్చి పార్టీ బలోపేతం కోసం పనిచేసిన నాయకులను, ఉద్యమకారులని తీవ్రంగా మోసం చేసిన మల్లారెడ్డిని ఈ మేడ్చల్ నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.రాజకీయాలను డబ్బు మయం చేసి కాలేజ్ సీట్లు అమ్మినట్టుగానే కార్పొరేటర్,కౌన్సిలర్ సీట్లు అమ్మిన చరిత్ర మల్లారెడ్డిదన్నారు. మరోసారి మల్లారెడ్డి గెలిస్తే మేడ్చల్ ప్రజలను తూకంలో పెట్టి అమ్ముతాడని అందుకే మల్లారెడ్డి డబ్బు అహంకారాన్ని అణచివెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదీగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, వేముల నాదం గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బొడిగే ఉదయ్ రాజు గౌడ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు పోరాడుదాం



నవతెలంగాణ-కాప్రా

డిగ్రీ కళాశాలలో పి.డి.ఎస్.యు విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభను నిర్వహించారు. పి.డి.ఎస్.యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు మంద నవీన్ పొడపంగి నాగరాజు హాజరై మాట్లాడుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘంలో అమరులైన అమరవీరులను స్మరించు కుంటూ నివాళులర్పించారు. జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి లాంటి తదితర విప్లవ విద్యార్థి నేతలు ఈ దేశంలో జరుగుతున్న దోపిడీ పీడన అసమానతలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి తమ ప్రాణాలను తునప్రాయంగా ఈ సమాజం కోసం అర్పించారని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పురుడుబోసుకున్న పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో నిర్మాణాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల హక్కుల కొరకు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం నిర్వహించిందని తెలిపారు. ఈ క్రమంలో హిందూ మతోన్మాద మూకలు జార్జి రెడ్డిని అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. జార్జి రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఉద్యమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పర్యటించి విద్యార్థులను కూడగట్టి పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో 1975 నవంబర్‌న వెంగళరావు ప్రభుత్వం ఖమ్మం జిల్లా చీకటి గండ్ల అడవుల్లో చిత్రహిం సలకు గురిచేసి బూటకపు ఎన్‌కౌంటర్ చేసిందన్నారు. శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి విద్యార్థులు నాయకులను ప్రభుత్వాలు పొట్టను పెట్టుకున్నాయని.. వారు చూపిన బాటలో వారి ఆశ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం ప్రగతిశీల ఉద్యమాలను నిర్మిం చాలని ఆ వైపుగా విద్యార్థులు ఉద్యమాలు నిర్వహించినప్పుడు మాత్రమే వారి లక్ష్య సాధన కోసం కృషి చేసినప్పుడు మాత్రమే వారికి మనం నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమైతామని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పీ.డీ.ఎస్.యు జిల్లా నాయకులు తీగల శ్యామ్, యశ్వంత్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా హెయిర్ కటింగ్ సెలూన్‌లో చిన్నారికి కటింగ్ చేస్తున్న గ్రేటర్ బారాస నాయకులు సాయి జన శేఖర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయి జన శేఖర్.
నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



- డైరెక్టర్ పుష్పలత

నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యా కిరణ్ హై స్కూల్ డైరెక్టర్ పుష్పలత అన్నారు ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివ రెడ్డి గూడాలోనే విద్యా కిరణ్ హైస్కూల్లో దీపావళి పండుగ సందర్భంగా పండగ ప్రత్యేకతలను విద్యార్థులచే ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా స్కూల్ డైరెక్టర్ పుష్పలత పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు. మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని కోరారు స్కూల్లో ప్రదర్శించిన విద్యార్థుల ప్రదేశాలను ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పి రమేష్, ప్రిన్సిపల్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

తోటకూర వజ్రేష్ యాదవ్‌కు టీటీడీపీ మద్దతు



- టీటీడీపీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు టీటీడీపీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతునట్టు టీటీడీపీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్ తెలిపారు. శనివారం కీసర మండలంలోని భోగారం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గం టీటీడీపీ సమావేశం సుంకరి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గంలో అన్ని మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీకి మద్దతు ఇస్తారో తెలపాలని చర్చించారు. అందరి అభిప్రాయం మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేయాలని నిర్ణయించారు. టీడీపీ నిర్ణయం తెలుసుకున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి వచ్చి తెలుగుదేశం తీసుకున్న నిర్ణయం సరైందని పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, న్యాయవాదులు సంపన్న వర్గాలు ఎన్నో బలి దానలు చేస్తే వచ్చిన తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం వారి సొంత లాభం కోసమే వినియో గించుకొని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందన్నారు. ఈ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా మార్చాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికష్ణ,మేడ్చల్ ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్, ఘట్కేసర్ మండలం అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్ రెడ్డి, టి. మహేష్, పాటి సురేందర్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, జవహర్ నగర్ అధ్యక్షులు రమణ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు కష్ణ రావు,సన్నీ, కొండా సుజాత ఆశభిందు, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్ లోని గాంధీ నగర్‌లో గల గాంధీ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులతో కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి భేటీ అయ్యారు. మీ సమస్యలు తీరుస్తానని, మీ కోసం నిస్వార్థంగా పని చేసే తనకు మద్దతివ్వాలని కోరారు.

నవతెలంగాణ-కాప్రా



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

బండారి లక్ష్మారెడ్డి ప్రచారానికి విశేష స్పందన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భారీగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డి 1వ డివిజన్ ప్రజలు దారిపొడవునా పూలు జల్లుతూ, గుమ్మడి కాయతో దిష్టి తీసి, వీర తిలకం దిద్ది, పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరిస్తూ, మంగళ హారతులిస్తూ, జై బీఎల్ఆర్ నినాదాలతో ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను స్పష్టంగా వివరిస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి భారి మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డి ఫుల్ స్పీడ్



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారంలో వేగం పెంచారు. గత నెల రోజులుగా ప్రచారానికి ఎక్కువ సమయం కేటాయిస్తూ, పది డివిజన్‌లను రెండో దఫా చుట్టేస్తూ, ఓటర్లందరి మద్దతు కూడగట్టు కుంటూ ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేసే దిశగా ముందు కు సాగుతున్నారు. భారీ ప్రచారాలతో, ఆత్మీయ సమ్మేళనాలతో, భారీ చేరికలతో, వరుస ఏకగ్రీవ తీర్మానాలతో, ప్రత్యర్థుల అంచనాలకు ఏమాత్రం అందకుండా ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కారు ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నది. రామంతపూర్ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్, బీఎల్అర్ జెండాలతో రామంతాపూర్ డివిజన్ వీధులన్నీ గులాబీ వనంలా మారాయి. కేసీఆర్ మ్యానిఫెస్టో ప్లకార్డులతో, శాలువా సత్కారాల తో, మహిళల మంగళ హారతులతో ముందుకుసాగుతూ కేసీఆర్ చేసిన అభివద్ధిని, మ్యానిఫెస్టోని ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, డివిజన్ మొత్తం భారీ ఎత్తున ప్రచారం చేశారు.

బీఎల్ఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్‌పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ఫేజ్-2 కాలనీలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు గడప గడప ప్రచారం చేశారు. అందులో భాగంగా కాలనీవాసులను పలకరిస్తూ సమస్య ఏదైనా పూర్తీ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీవాసులు ఆసరా పెన్షన్, షాది ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం, అలాగే కాలనీవాసుల నుంచి వచ్చే ఆదరణ చాలా సంతోషాన్ని ఇస్తున్నాయని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు చంద్రమోహన్, ఉల్లెమ్ బాలరాజు, శివాజీ, సాయి, రాజేష్, రాంచందర్ రెడ్డి, సంతోష్, తేజ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ భవాని నగర్, న్యూ భవాని నగర్, గ్రీన్ హిల్స్ కాలనీలల్లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివద్ధి పనులను తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

స్పందించేలా చర్యలు తీసుకున్నామని, వారి వాహనాలకు అధునాతన పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. ఎలక్షన్ కోడ్ తూచా తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి అన్ని విధాలుగా పరిశీలన చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో 14 చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ పూర్తి చేసి నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చామని, పోలింగ్ సిబ్బందికి సైతం శిక్షణా తరగతులు నిర్వహించామని, మలివిడత ర్యాండమైజెషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాల్లో విధులను కేటాయిస్తామని తెలిపారు. జిల్లాలో 24,768 మంది వికలాంగులు, 33,216 మంది వద్దుల కోసం ఏర్పాట్లను చేసినట్టు తెలిపారు. హెూమ్ ఓటింగ్‌లో భాగంగా బీఎల్ఓ ల ద్వారా ఫామ్-12డీలను అందిస్తామని, ఇందుకు నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారులను కూడా నియమిస్తామని తెలిపారు. ఈ నెల 18న ఈవీఎంల రెండో విడత ర్యాండమైజెషన్ చేపట్టి ఆ జాబితా ప్రకారంగా పోలింగ్ స్టేషన్లకు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లు కేటాయిస్తామని, ఈసీ ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం సీయూ, బీయూలు, 40 శాతం వీవీ ప్యాట్లు అదనంగా (రిజర్వు) కేటాయిస్తామని చెప్పారు. జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాలకు గాను 310 మంది అభ్యర్థులు 356 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు చెప్పారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనుమతుల జారీలో ఆలస్యం జరగకుండా చూడటంతో పాటు ఉల్లంఘనలపై కూడా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దష్టికి తీసుకొచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దుల్లో నాలుగు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, అంతర్ జిల్లా చెక్ పోస్టులను నెలకొల్పి నిరంతరం తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. సరిహద్దు జిల్లా పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా కట్టడి చర్యలు తీసుకున్నామని తెలిపారు. హెూలీ మేరి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారులు. అబ్కారీశాఖ, పోలీస్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి : కలెక్టర్

దీపావళి పండగను జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. ఆదివారం దీపావళి పండగను పురస్కరించు కుని కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండగను జరుపుకుంటారని తెలిపారు. దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు రంగాల్లో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాక్షించారు.

"కేసీఆర్" మాటలు నీటి మూటలు

- తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం
- 15 డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్
- బోడుప్పల్ 15వ డివిజన్లలో కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ప్రజల మద్దతు పెరుగుతుంది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ రాజలింగం కాలనీ పేస్ టూలో స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి జంగయ్య యాదవ్ స్థానిక నాయకులు,మహిళలతో కలిసి డివిజన్‌లో ఇంటింటికి పాదయాత్ర నిర్వహిస్తూ కాంగ్రెస్ ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త దుర్గమ్మ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని, కేసీఆర్ పరిపాలనపై ప్రజలు విసుకు చెందారని తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్కుల కబ్జాలు, అక్రమ వసూళ్ల తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని, గడచిన నాలుగేండ్లలో అభివద్ధి చేయని మంత్రి మల్లారెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సంక్షేమ పథకాల వల్ల బీఆర్ఎస్ నాయకులు వారి అనుచరులు మాత్రమే లబ్ధి పొందారన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో రామకష్ణ కాలనీ అధ్యక్షుడు కొండలరావు,విష్ణు,చంటి, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉద్దండపురం సత్యనారాయణ,గౌడవెళ్లి రవీందర్ గౌడ్, గిర్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నవనీత ఆనంద్, పీఏసీఎస్ డైరెక్టర్ నవీన్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ 1వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు దుర్గం శంకర్, దుర్గం వెంకటేష్,రాజశేఖర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మల్లిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.



నవతెలంగాణ- మేడ్చల్

పాలమ్మి.. పూలమ్మి మంత్రి మల్లారెడ్డి డబ్బులు సంపాదించలేదు

- తన అవినీతి నిరూపిస్తే మేడ్చల్ నడి బజార్‌లో ముక్కు నేలకు రాస్తా
- మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్



మంత్రి మల్లారెడ్డి పాలు అమ్మి పూలు అమ్మి డబ్బులు సంపాదించలేదని తమిళనాడు మాజీ సీఎం,దివంగత జయలలిత డబ్బులు దోచుకొని సంపాదించాడని మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి విమర్శించారు.శనివారం మేడ్చల్ మున్సిపాలిటీలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను మంత్రి మల్లారెడ్డి దగ్గర 2018లో రూ.5కోట్లు డబ్బులు తీసుకున్నట్టు ఏదైనా ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు.తన హయాంలో జరిగిన అవినీతిని నిరూపిస్తే మేడ్చల్ నడి బజార్ లో ముక్కు నేలకు రాస్తానని మంత్రి మల్లారెడ్డికి సవాల్ విసిరారు. తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే చెప్పులతో కొట్టిస్తానని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి కార్పొరేటర్ అభ్యర్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న వీడియోలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద సర్పంచి ఒక్కడికి డబ్బులు ఇస్తే సరిపోతుందా ఎమ్మెల్యే,మినిస్టర్ కు ఇవ్వవా అనే వీడియోలో వైరల్ అయ్యాయని గుర్తుచేశారు.

కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



శామీర్‌పేట: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో కి చేరికలు కొనసాగుతున్నాయి.మూఢుచింతలపల్లి మండలం కేశవరం గ్రామ పంచాయతీకి చెందిన ముగ్గురు వార్డు మెంబర్లు బొమ్మలపల్లి వెంకటేష్, ఏలూరి కుమార్ యాదవ్, కొంపల్లి వినోద్ శనివారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్, టీడీపీ నుంచి కాంగ్రెస్ లో చేరారు. వారికి మలిపెద్ది సుధీర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గ్రామ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, జాప రవి, మహేష్, వెంకటేష్, శివ కుమార్, నాగరాజు, యూసుఫ్,ఉప్పెన రాజు, తప్పెట్ల వెంకటేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF HON'BLE I ADDL, SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT: LB NAGAR
I.P.No. 37 OF 2022

Between:
Mohd. Akber Khan .....Petitioner
AND
Inturi Ramesh and others .....Respondents

1.Inturi Ramesh s/o.Kondaiah Inturi Managing Partner of Raja Developers and Builders Aged about 38 years, R/o 5-19-1, Badevaripalem, Volentivaripalem Mandal, Nekunampuram @Pokur, Prakasam, AP.-523 113.
2.Inturi Rajesh s/o.Malakondaiah Managing Partner of Raja Developers and Builders Aged about 35 years, R/o.H.No.2-22-98/b, Sri Sai Chaithanya Nilayam, Vijaya Nagar Colony, Kukatpalli, Nizampet, R.R.Dist
3.Inturi Sudheer s/o Inturi Ramulu Aged about 39 years, Occ: Business R/o.H.No.4-79, Badevaripalem, Volentivaripalem Mandal, Nekunampuram @Pokur, Prakasam, A.P.-523 113.. .....Respondents

NOTICE

That the above named petitioner filed the above said IP against you No. 1 to 3 to declare the petitioner as insolvent and discharge him from debts and the said matter is posted on **22-11-2023** for your appearance. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
MD.ANSARUDDIN
MD.HABEEB
ADVOCATES
Cell: 9395367837

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE- CUM-VII METROPOLITAN MAGISTRATE, R.R. DISTRICT AT: HAYAT NAGAR,
O.S.NO. 145 OF 2021

Between:
J.Gangadhar, S/o.Late J.Kondaiah, R/o.Plot No.41 NP, Street No.9, Sri Ramanuja Nagar Colony, Munuganur (Village & Post)- 501 505, Hayat Nagar, R.R.Dist, T.S. .....Plaintiff
AND
1.Smt.Vimala Korla, W/o Late K.Keshava Rao, R/o.H.No.3-2-93/70, C/o Maa Santoshi Colony, Phase I, Bolarum(P.O.), Risala Bazar, Secunderabad T.S. PIN: 500 010
2.Sri.Chakradhara Moharana, S/o Dhadi Moharana, H.No.3-2-93/17, Maa Santoshi Colony, Phase 1, Bolarum (P.O.), Risala Bazar, Secunderabad .T.S.PIN:500 010 .....Defendants

Whereas the Plaintiff has instituted a suit against the Defendants for recovery of money Rs. 4,99,800/- (Rupees four Lakhs ninety nine thousand eight hundred only). You are hereby summoned to appear before the Hon'ble **Addl. Junior Civil Judge-cum-VII Metropolitan Magistrate, Ranga Reddy District at Hayat Nagar** in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on **4th December, 2023 at 10.30 A.M.**
Take notice that in default of your appearance, the above matter will be heard and determined in your absence.

//ORDER OF THE COURT//
M/S P. PRAVIN KUMAR,
A.RAVINDRANATH,
ADVOCATES
Flat No. 201, Yelamanchali Residency, Road No. 2, New Maruthi Nagar, Kothapet Hyderabad T.S.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 415 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age: 38 Years, Occ: Foreman Of above, ...DISPUTANT
VERSUS
Mr. Nakkerakanti Srinivasulu, & Others
To
Opponent No.2. Akkapaka Lakshminarayana, S/O. Banaiah, Age:41 years, OCC: Asst. Engineer Operational at Tandoor, Nagarkarnool, R/O.H.No. 8-31,Garepally Village & Post, Kataram Mandal, Karimnagar Dist.
Opponent No.6. Pakeeru Mahender Reddy, S/O. Satti Reddy, Age:37 years, OCC: Chit Pledge, R/O.H.No.55/1, Road No.5, Santhi Nagar Colony, Vnasthalipuram, Hyderabad. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.3,79,998=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **05.12.2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE HON'BLE I ADDI JUNIOR CIVIL JUDGE. MEDCHAL-MALKAJGIRI DISTRICT.
AT : MEDCHAL
O.S.No.591 OF 2023

1.Smt.P.Umarani & 2 others .....Plaintiff
AND
1.The Tahsildar, Dundigal-Gandi maisamma Mandal, Medchal Malkajgiri District, Telanga State.
2. All concorned .....Defendants
To,
All Concerned .....Defendant No.7

PUBLIC NOTICE

Please take notice that the Plaintifs 1.Smt.PASUPULA UMARANI, W/o Late Pasupula Ramesh, 2. Smt. PARUSHA MAMATHA, W/o. Parusha Anjaneyulu, D/o.Late Pasupula Ramesh, 3. Smt. BANDARI JYOTHI, W/o. Bandari Rama krishana, D/o.Late.Pasupula Ramesh, have filed the above suit against the Defendants vide **O.S.591/2023** on the file of the above said Hon'ble Court to declare them as Legal Heirs of Late **PASUPULA RAMESH,** S/o. Late Pasupula Mallaiah in respect of the Property **No.1 i.e., Plot bearing No.68, admeasuring 250.0 Sq. Yards or 209.0 Sq .Mtrs, in Survey Nos.272, 273, 273/Part, 273/Part, 279/Part, 279, 285, 286, 287, 288, 289, 290 & 292 and Property No.2 i.e., Half Share of the Plot bearing No.6, (admeasuring 152.5 Sq Yards out of 305.0 Sq Yards) in Survey Nos.264-A, 255-E and 265-E, both the properties situated at Dommarapochampally Village, Under Dundigal Municipality, Dundigal-Gandi Maisamma Mandal, Medchal-Malkajgiri District. T.S.** and the said suit stands posted to **20-11-3023**, if any person having any objections in granting said relief may appear before the above court on **20-11-2023 10.30 A.M.** either in person or through Advocate, failing which, the matter will be heard and decide as exparte

//BY ORDER OF THE HON'BLE COURT//
G. MALYADRI YADAV
ADVOCATE
48-348/1, Ganesh Nagar, Chimal, HYDERABAD-54,Cell:7799473803

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE AT ARMOOR
O.S.No 04 of 2023

Between;
Jarupula Ramulu alias Ramreddy S/o Jarupula Harji Age:52 Years, Occu: Govt Employee, R/o H.No 6-23-671/10, Bangaru Maisamma colony, Goutham Nagar, Nizamabad.
Petitioner
And
Jarupula Govindhu S/o Harji, Age: 57 Years, Occu: Govt Employee R/o 1-3, Pandimadugu Village Sirikonda, Nizamabad.
Respondents/defendants
To
Jarupula Govindhu S/o Harji, Age: 57 Years, Occu: Govt Employee R/o 1-3,Pandimadugu Village, Sirikonda, Nizamabad. presently residing at Hyderabad.

Whereas above named petitioners/plaintiffs has made an application under 39 Rule 1 and 2 of C.P.C. seeking perpetual injunction against you to not to interfere into the peacefull possession of the suit schedule party.
You are hereby warned to appear in this court in person by a Pleader duly instructed on this 29th day of November 2023 at 10.30'o clock in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you lead to rely in support of your defence.
Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined EX- PARTE in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
M.Shanker B.A, LLB.
H.NO. 6-43/1
V.V Nagar Colony, mubharaknagar Nizamabad 503003.
Mobile No. 9441154031

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT CHEVELLA
O.S. 395 of 2021

Between :
1. Smt.Laxmi w/o Katike Narsimlu & 2 others .....Plaintiff
And
1. Smt. Munugala Radha Rani W/o, Santhosh Reddy
2. Sri. Santhosh Reddy S/o, Chenna Reddy Both are R/o, 1-1-300/A/1, Ashok Nagar .....Defendants

Whereas the plaintiff filed a suit for partition in respect of Sy. No.49/A, Ac. 0-30 Guntas, situated at Ramanthapur Village, Shankerpally Mandal, R.R.Dist, against you the defendants and another defendant, the said suit is posted on 19.12.23 for your appearance, you are hereby required to appear on that day at 10.30.A.M.either in person or through pleader failing which, the matter will be decided as per law.

//BY ORDER OF COURT//
R.V.MAHESH SINGH
ADVOCATE
SHANKERPALLY
CELL NO.9441300296

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-I AT: VISAKHAPATNAM
I.A. 55/2023 in C.C. /2023

Between :
Sri Gandaraju Sree Rama Chandra Raju ...Petitioner/Complainant
And
Bharti AXA General Insurance Co., Ltd., Rep. by its Authorised Signatory and 3 others ...Respondents/Opposite Parties

NOTICE

To,
3rd Respondent / 3rd Opposite Party:
Srinilaya-Cyber Spazio,
Third party Administrator, Rep. by its Authorised Signatory, Suite Nos.101, 102, 109 & 110, Ground Floor, Road No.2, Banjara Hills, Hyderabad-500 034.

Please take notice that the above-named petitioner/complainant has instituted the above complaint against you and other opposite parties to pay the claim amount of **Rs.5,65,601/-** (Rupees: Five lakhs sixty five thousand six hundred and one only) and for other reliefs. That as there is delay in filing the above complaint, the petitioner /complainant filed the above application I.A.55/2023 to condone the delay in filing the above compliant and the same stands posted to **30-11-2023** for your appearance before the **Hon'ble District Consumer Disputes Redressal Commission-I, VUDA Complex, Siripuram, Visakhapatnam** at **10.30 A.M.** either yourself in person or by authorized person, failing which the Hon'ble Commission will be proceed with the matter as per law.

E.V.L. NARASIMHA RAO &
B.K. NAIDU, Advocates
Visakhapatnam. **Cell: 9052221111**

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUKATPALLY
O.S. No.1637 OF 2022

Between:
M/s IDBI Bank Limited Branch office at Plot No.36-C & 43-C, Survey No.60, Kondapur, Hyderabad. ...Plaintiff
AND
M/s Neotic Soft Solutions Pvt. Ltd. & others ...Defendants
To,
1. M/s Neotic Soft Solutions Pvt. Ltd., Represented by its Partners, H.No.1-5-872, Sri Sai Nagar Colony, Old Alwal, Beside Apollo Pharmacy Lane, Hyderabad-500 010, Telangana State.
2. Mr. Arvind Reddy Pathuri, S/o. VenkatBhoopal Reddy, aged about: 34 years, Occ.: Business, Flat No.403, PR Garden View, Gopanpalli, Hyderabad-500 075.
3. Mr. Rakesh Anna, S/o. Ravinder Rao, aged about: 34 years, Occ.: Business, H.No.8-87, Srinagar Varni, Old Varni, Nizamabad-503201. ...Defendants

Please take notice that the above named Plaintiff's Bank has filed above O.S. against you, for Recovery of its Rs.10,39,066/- and also along with subsequent interest you are hereby summoned to appear in the above court on 24-11-2023 at 10:30 a.m. for your appearance either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
V. SURESH BABU
Advocate
Flat No.104, Padmaja Residency, Cto Colony, Kothapet, Hyderabad-35.
Cell No.93924 34289



గోషామహల్ బీఅర్ఎస్ నాయకులు బి.సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత రావు కాంగ్రెస్ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఅర్ఎస్, బీజేపీ లు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు గౌఖరన్, అశోక్, లడ్డూ, స్వతీష్ మహరాజ్, యోగి పాల్గొన్నారు.
నవతెలంగాణ - ధూల్ పేట్

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMIISSION: AT HYDERABAD
FA NO. 31 OF 2023
IN
CC NO.503 OF 2021
(On the file of the district Commission-I - Hyderabad)

BETWEEN
United India Insurance Co Ltd., & another ...Appellant/Opposite Party No.1 & 2
AND
Mr. Kakumanu Neela Kanteswara & others ... Respondents/Complainants
To
The Rakshsa Health Insurance TPA Pvt Ltd., Rep. by its Manager, Having its office At F-1, Stellar Sphinx, 6-3-354/1, 4th floor, Road No.1, Dwarakapuri, Punjagutta, Hyderabad - 500 034.
Sir,
Take notice that the appellant above named filed the above appeal challenging the order of the District Commission-I, Hyderabad, in CC No.503 of 2021 dt. 28.10. 2022. Appellant filed application for grant of interim stay of the order in the above CC No.503/2021 and the same was allowed by the Hon'ble Commission.
The Appellant filed IA under Order 5 Rule 20 of CPC praying for substituted service through paper publication as personal notice served on you was returned unserved with an endorsement "Insufficient address" and hence the Hon'ble Commission vide order dt.05.10.2023 directed us to serve the notice through paper publication. You are therefore directed to appear either in person or through your Counsel duly instructed on 16.11.2023 at 10.30 a.m. before the Hon'ble State commission failing which the matter will be heard and decided on merits as per the material available on record.

//BY ORDER OF THE HON'BLE STATE COMMISSION//
Dt.11.11.2023

M. SHANKER,
ADVOCATE
COUNSELFOR THE APPELLANT
Flat No. 201, Anjanadri Towers, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad-500 072

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కేఎల్ఆర్ సతీమణి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - మీర్ పేట్

కాంగ్రెస్ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చనగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) సతీమణి కిచ్చనగారి విజయలక్ష్మి మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని చెప్పారు. కేఎల్ఆర్ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారం చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ 6లక్షలు, 4వేల పింఛన్, రూ 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేశాం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- వాకర్స్‌ను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఎల్బీ నగర్

బీఆర్ఎస్ ఎల్బీనగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు సుధీర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రస్తుతం పార్క్ స్వరూపం పూర్తిగా మారింది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్క్ 2007వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అంతకు ముందు ఈ పార్క్ పూర్తిగా బురదమయంగా ఉండేదని గుర్తు చేశారు. తాను రెండవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధి విషయంలో పార్కుల స్వరూపం మార్చినట్టు తెలిపారు. దానిలో భాగంగా ప్రియదర్శిని పార్క్ నందు ప్రస్తుతం పూర్తి స్వరూపం మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పర్యాటకులు కూర్చోవడానికి ,ఓపెన్ జిమ్స్, యోగ సెంటర్, అత్యాధునిక మూత్రశాలలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. పార్క్‌లో మొక్కలు ఎండకుండా మరొక బోరు కూడా వేయించినట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే సరూర్ నగర్ చెరువును రాబోయే రోజుల్లో సుందరీకరణ చేసి అందులో చిన్న చిన్న పడవలతో బోటింగ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే నియోజకవర్గ పరిధి లోని



ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారిస్తామని తెలిపారు. మరొక్కమారు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బోయిని మహేందర్ యాదవ్,రవి,భాస్కర్ గంగపుత్ర, తిలక్, సత్యం, జై శంకర్,అశోక్, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

నిండు మనసుతో ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

నాగోల్ : మీ అభివృద్ధి కోసం నిరంతరం తపించే తనను నిండు మనసుతో ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి నాగోలు డివిజన్ ప్రజలను కోరారు. శనివారం ఆయన నాగోల్ డివిజన్ పరిధిలోని విశాలాంధ్ర కాలనీ, రాఘవేంద్రకాలనీ, లేక్ వ్యూ అపార్ట్మెంట్,శైలజపురి కాలనీ, అవెన్యూ హోమ్స్, జైపూరి కాలనీ, సాయి నారాయణ కాలనీ(భాగ్య ఎంక్లేవ్) నందు కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జైపూరి కాలనీలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇట్టి నియోజకవర్గాన్ని అభివద్ధి చేసిన ఘనత మీదే అని కొనియాడారు. తమ ఓటు మీకే అని తెలిపారు. కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటిని కూడా మీరు విజయం సాదించక అడుగుతామని తెలిపారు. మరింత అభివృద్ధి కావాలంటే మీతో సాధ్యం అన్నారు.

తామే మీ కోసం ప్రచారం చేస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ సహకారం తనకు ఎంతో అండగా ఉంటుందని భావిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమంతో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి జరిపేందుకు శాయ శక్తుల కషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివద్ధి విషయంలో గాని ఎంత మేరకు చేశారో అందరికి తెలిసిందేనని..



2014 తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వనరుల కల్పించడంలో ఎంత ముందుకెళ్లిందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.పార్టీ కార్యాలయం నందు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్,అనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ప్రమీల, శిల్ప, మైసయ్య, సీతా రాములు, ఈశ్వరయ్య, యాదగిరి,శ్రీను,ఉమదేవి, చంద్రకళ, సతీష్ యాదవ్,రమేష్,అశోక్ యాదవ్,భాస్కర్ యాదవ్,సతీష్ సీనియర్ నాయకులు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్ నగర్



ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలలా అన్నారు. మలక్ పేట డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన బట్టల షాప్‌ను డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల దుస్తులు ప్రత్యేకంగా ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్తలు పాటించాలన్నారు. అభివద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియో గదారులకు మంచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యం అని, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి గెలిపించాలని బీఆర్ఎస్ చంపాపేట్ మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి ఆధ్వర్యంలో కారు గుర్తులకు ఓటు వేయాలని శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఆదర్శంగా తీర్చే దించడం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితోనే సాధ్యమన్నారు మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు ఖాయమని ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు, సభ్యులు, డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

118 జీఓతో 36 కాలనీల వాసుల లబ్ది

- బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-హాయత్ నగర్



118 జీవోతో లబ్ది పొందిన ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని 36 కాలనీల వాసులు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుదీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ రెండు దశాబ్దాల సమస్యకు విముక్తి ప్రసాదించిన ఘనత సుధీర్ రెడ్డిదే అని కొనియాడారు. 118 జీ.ఓ.తీసుకొచ్చి ఎన్నో ఏండ్ల రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కరించినట్టు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునేందుకు నిరంతరం కష్టపడుతునే ఉంటానని.. తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా పనిచేస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో జీ.ఓ.118ను తీసుకురాగలిగామన్నారు. ఎల్బీనగర్‌లోని 36 కాలనీలు ఇట్టి జీ.వో.పరిధిలోకి వస్తున్నాయన్నారు. ఎన్ని విమర్శలు ఎదురైనా వెనుకాడకుండా పనిచేశామన్నారు.తనతో కలిసివచ్చిన, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జీవోలో మరికొన్ని అంశాలను చేర్చాల్సి ఉందని, రాబోయే రోజుల్లో పూర్తి చేసి సంపూర్ణమైన జీవోను తీసుకురావడం జరుగుతుందన్నారు.అలాగే ప్రతీ ఒక్క ఇంటి వారికి కన్వీనెన్సు డీడీ ఇచ్చే వరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కావున నియోజకవర్గం మరింత అభివద్ధి కావాలి అంటే కారు గుర్తుకు ఓటు వేసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వేమి రెడ్డి నర్సింహ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఏ లార్డ్స విద్యార్థుల జయకేతనం..

- విద్యార్థులను అభినందించిన చైర్మెన్

నవతెలంగాణ-మీర్ పేట్

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ)లో లార్డ్స విద్యార్థులు కబడ్డీ విభాగంలో తమ సత్తా చాటి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా లార్డ్స విద్యాసంస్థల చైర్మెన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మెన్ బైర్లు శ్రీనివాసరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 22 పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొనగా తమ పాఠశాల పిల్లలు రన్నర్‌గా నిలవడం గర్వకారణం అన్నారు. లార్డ్స పాఠశాల డీఎన్ సతీష్ కుమార్ ప్రిన్సిపల్ రామిడి సంతోష్, భానూరు శ్రీనివాసరెడ్డి ఇన్‌చార్జి రేఖా సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్.. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-వనస్థలిపురం



ద్విచక్ర వాహనంపై ర్యాష్క డ్రైవింగ్ చేస్తూ నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్లికార్జున్ నగర్‌కు చెందిన బాడిగ మహేష్, బైరాముల గుడికి చెందిన తుమ్మల శివ, ఓంకార్ నగరికి చెందిన కేశవోని కిరణ్‌లు వాహనానికి నెంబర్ ప్లేట్ లేకుండా ద్విచక్ర వాహనంపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. దాంతో వనస్థలిపురం పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని హయత్ నగర్ తహసీల్దార్ ముందు బైండవర్ చేసామని సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు.

మార్నింగ్ వాక్ విత్ మధుయాష్కీ



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ శనివారం ఉదయం స్వామి వివేకానంద పార్క్‌లో మార్నింగ్ వాక్ కార్యక్రమానికి హాజరయ్యారు. కాలనీ వాసులతో అడుగులో అడుగేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగిం చారు. మధు యాష్కీ మాట్లాడుతూ తమది పీపుల్స్ మ్యానిఫెస్టో.. మీ సమస్యలను తమ మేనిఫెస్టోలో పెడతాం.. సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం అన్నారు. సమయాభావం వల్ల ఎన్నికల ముందు ప్రతీ ఇంటికి రాలేకపోవచ్చు, కానీ రేపు మీ ఎమ్మెల్యేగా ప్రతీ ఇంటికి వచ్చి కాలనీ సమస్యలు అధికారుల సమక్షంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన ఆరోగ్యం కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ఈ గంజాయి బ్యాచ్ నాయకుల బారి నుంచి మన ఎల్బీనగర్‌ను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం అన్నారు.

కాలనీవాసులను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్‌లో గల కమ్యూనిటీ హాల్లో కాలనీ అసోసియేషన్ బృందాన్ని, కాలనీవాసులను శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేవలం ఎమ్మెల్యేగా మాత్రమే కాదు, మీ పిల్లలకు ఒక మార్గదర్శిగా కూడా ఉంటానని, మీ పిల్లలు పై చదువులకు అమెరికా సహా,ఇతర దేశాలకు వెళ్లడానికి విద్య,న్యాయపరమైన చిక్కులు లేకుండా సూచనలు తెలియజేయడానికి అబ్రాడ్ ఎడ్యుకేషన్ సెంటర్ పెడతానని, ఇతర రాష్ట్రాలలో ఉద్యోగ అవకాశాలకై, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తానని ఒక ఉన్నత విద్యావంతుడిగా తన శక్తినంత కూడగట్టి ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని లోకల్ నాన్ లోకల్ అని తేడా లేకుండా ఇక్కడ నివసించే ప్రతీ ఒక్కరికి ఆవాసయోగ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

11

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రచారం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల బండరావిరాల గ్రామ రైతులు మైనింగ్ జోన్ కింద తమ భూములు కోల్పోయి దశాబ్దాల కాలంగా ఇబ్బందులకు పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయడానికి కృషి చేశానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బండరావిరాల, చిన్న రావిరాల, గువ్వలేటి,కవాడిపల్లి, అబ్దుల్లాపూర్ మెట్ తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. మూడు పర్యాయాలుగా తనను ఆశీర్వదించి గెలిపించిన మీకందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు.అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మరోసారి మీ ముందుకువచ్చానని, తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే అభివృద్ధి మరింత శరవేగంగా జరుగుతుందని తెలిపారు. తనపై మూడు సార్లు ఓడిపోయిన వాడికి ఓటేస్తే ఇక్కడ ఉన్న భూములన్ని లాకుంటాడని విమర్శించారు. మన సమస్యలు మళ్లీ మొదటికి వస్తాయని మీరందరూ మేల్కోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే ఇక్కడి మైనింగ్ భూముల సమస్యలు సృష్టించి భయపెడుతాడని అన్నారు. ఓటు వేసే ముందు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగులు ,వితంతువులు,వృద్ధులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేసి చేయూతను అందించడం జరిగిందని అన్నారు. అలాగే మైనింగ్ జోన్ కింద భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేశానని ఇంకా మిగిలిన రైతులకు కూడా త్వరలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. 33 కోట్ల రూపాయల నిధుల తో బండ రావిరాల గ్రామాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. అలాగే గువ్వలేటి, చిన్న రావిరాల, కవాడి పల్లి, అబ్దుల్లాపూర్ మెట్ తో పాటు మండలం లోని అన్ని గ్రామాలకు అత్యధికంగా నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో సీ సీ రోడ్లు, డ్రయినేజీ ,వీధిలైట్లు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. రాబోయే జూన్ నుంచి రూ. 400 కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నోముల కృష్ణ, సహకార సంఘం చైర్మన్ విఠల్ రెడ్డి, ఎంపిటిసి దంతూరి అనిత మహేందర్ గౌడ్, సర్పంచ్ లు ముద్దం స్వరూప వీరస్వామి, వనజ శ్రీనివాస్ రెడ్డి,లతశ్రీ గౌరీ శంకర్ చారి, తుడుము మల్లేష్, పారిజాత శేఖర్, ఎంపిటిసి గ్యార బాల లింగస్వామి,సీక సాయికుమార్ ఇబ్రహీంపట్నం యువజన విభాగం కార్యదర్శి జీవన్ కుమార్ రెడ్డి, నాయకులు పస్నీరు రాజేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎన్నికల సమయంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు సమాచారం తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హాయత్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్,సరూర్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావులు హెచ్చరించారు. శనివారం ఆటో నగర్‌లో ఒక వ్యక్తి నుంచి 5.13 లీటర్ల మద్యం, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ. 6000 ఉంటుందన్నారు. ఆయన వెంట ఎస్ఐ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి దీపావళి శుభాకాంక్షలు



నవతెలంగాణ సంతోష్‌నగర్

బీజేపీ మలక్ పేట్ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అక్బర్ బాగ్ డివిజన్ లోని డివిజన్ అధ్యక్షులు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో మలక్ పేట్ నియోజకవర్గం పరిధిలోని బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా నాయకులు కలిసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ పండుగ సందర్భంగా మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నరసింహ, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు రామ రావు , కంటెస్టెడ్ నవీన్ రెడ్డి, రమేష్ వనపర్తి, భార్గవ చారి, కిరణ్,వెంకటేష్, సుభాష్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



చాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంతోష్ నగర్

అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోస్టర్‌ను సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి సేవాలాల్, బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ కర్మన్‌ఘాట్ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈనెల 26న హయత్ నగర్‌లో జరగనున్న క్రీడాకారుల చిన్నపిల్లల అథ్లెటిక్స్ చాంపియన్స్ అండర్ 10 నుంచి 16 సంవత్సరాల ఏజ్ కేటగిరి పోస్టర్ ఆవిష్కరణ చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ సేవాలాల్ బంజారా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయిలు మాట్లాడుతూ, చిన్న వయసులోనే పిల్లలు చదువుతోపాటు క్రీడ రంగంలో రాణించాలని అన్నారు క్రీడారంగాల్లో పాల్గొనే ప్రతీ విద్యార్థికి సేవలాల్ బంజారా సంఘం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకా రులకు స్పోర్ట్స్ డ్రెస్సులు సేవాలాల్ బంజారా సంఘం నుంచి అందిస్తామని అన్నారు. కోచ్ వినోద్, రేవంత్ జితేందర్, గణేష్, అక్షయ్ టీం అకాడమీ స్పోర్ట్స్ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దేవుళ్ళ నాయక్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి సరితా బా య్, ఆటో యూనియన్ సంఘం నాయకుడు దేవా నాయక్ నంకియ పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ - హస్తినాపురం

రాష్ట్ర సర్కారు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఎల్.బి.నగర్ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్టీసి జే. ఏ.సి చైర్మెన్ కొమిరెల్లి రాజిరెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లోని తన నివాసం లో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ట్రేడ్ యూనియన్ల హక్కులను కాలరాస్తూ యూనియన్ల స్థానంలో వెల్ ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం



కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ఈ ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి రిటైర్డ్ అధికారులు శంకరయ్య, ఆర్.వి.రెడ్డి, వెంకటేశం గౌడ్,కుమార్ గౌడ్, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

అందినంత దోచుకోవడానికే అధికార పార్టీలోకి ఎమ్మెల్యే

- బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

అధికారం ఉంటే అందినంత దోచుకోవచ్చనే ఆలోచనతో గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసి అధికార పార్టీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేరారని, ఆయనకు ఈసారి ఓటుతోనే బుద్ధి చెప్పాలని బీజేపీ ఎల్బీ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. శనివారం వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి, దివాసిన్ అధ్యక్షుడు నాతి శ్రీనివాస్ లతో కలిసి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ స్థానికుడినైన తాను నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా నన్నారు. మీలో ఒకడిగా వుంటాను అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా మీ బిడ్డగా పరిష్కరి స్తానని తెలిపారు. ఎల్బీనగర్ లో గెలిచి జూబ్లీహిల్స్ బంజారా హిల్స్‌లో ఉండడానికి తాను కల్వ కుంట్ల కుటుంబం కింద జెండా పట్టుకోలేదు అని, నేను పట్టుకున్నది బీజేపీ జెండా కాషాయం అన్నారు. అధికారం ఉంటే దోపిడీ చెయ్యొచ్చు అనే అహంకారంతో ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉన్నారని.. అందుకే కాంగ్రెస్ నుంచి గెలిచి అధికార పార్టీలో ఆఫీస్ ప్యాకేజీ ఉంటుంది.. దోచు కున్నా.. కబ్జా చేసినా ఎవరూ అడగరని అధికార పార్టీలో చేరాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెల్వదు అన్నారు. వివిధ కాలనీ పెద్దలు కలిసి మద్దతు తెలిపారు.

'మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించండి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని గంగిరెడ్డి కాలనీ, సూర్యసాయినగర్ కాలనీ, జనచైతన్య కాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీ, శ్రీరాంనగర్ కాలనీలలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీరాంనగర్ కాలనీ లోని రామాలయంలో ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత కిషన్‌రెడ్డి అని కొనియాడారు. కిషన్‌రెడ్డి చొరవ తోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీగా మారిందని, అప్పటి నుంచే ఈ ప్రాంతం అభివృద్ధి వేగంగా జరుగుతోం దన్నారు. అలాగే నియోజకవర్గంలో అనేక ఐటీ కంపెనీలు తెచ్చిన ఘనత కిషన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలోనే ఎలిమినేడులో ఫాక్స్‌కాన్ కంపెనీ ఏర్పాటు కాబోతోందన్నారు. ఈ కంపెనీలో సుమారు 50వేల మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశముందన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దొంగకు తాళం ఇచ్చినట్లేనని, తోపుడు బండ్ల దగ్గర కూడా వసూళ్లకు పాల్పడతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నాయకులు చెవుల నరేందర్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకటరెడ్డి, మేతరి శంకర్, జొన్నాడ రాంరెడ్డి, శ్రవణ్‌రెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం, రాగిపని చందు, ఎరువ రాంరెడ్డి పాల్గొన్నారు.

'అభివృద్ధి కావాలంటే మార్పు రావాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ నియోజక వర్గం అభివృద్ధి కావాలంటే మార్పు రావాలని.. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలవాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా అన్నారు. చైతన్యపురి డివిజన్ లోని సాయినగర్ కాలనీలో బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రుద్రారపు శంకర్ , వినోద్ యాదవ్, గంప భాగ్యశ్రీ, వేణు గోపాల్ చారీ, అల్లపు రవి, సాయి, నితిన్ పాల్గొన్నారు.

పదేండ్ల కాలంలో 50 ఏండ్ల అభివృద్ధి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-చైతన్యపురి

ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన ఈ పదేండ్లలో తెలంగాణ రాష్ట్రం 50 ఏండ్లలో జరిగిన అభివృద్ధి జరిగిందని విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ నుంచి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. మంత్రి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎంతో అభివృద్ధి చేశానన్నారు. యువత ఉపాధి కల్పన కోసం నియోజకవర్గంలో బహుళ జాతి కంపెనీలు తీసుకువచ్చి వారికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్కులు, దేవాలయ అభివృద్ధి లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్త, శ్రీకాంత్‌గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ గెలుపునకు ఇంటింటి ప్రచారం

చైతన్యపురి : మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు పై ఆర్కేపురం డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ – 3 లో పార్టీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపు ఖాయమని, మెజార్టీ కోసం కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచే యాలని కోరారు. ఈ 15 రోజులు అత్యంత కీలకమైన రోజులని ప్రతి ఒక్కరు ప్రచారంలో బాగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, రామాచారి, లింగ స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగ శుభాకాంక్షలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మంత్రి మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆకాంక్షిం చారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని మంత్రి ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ రోజు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.ప్రజలు బాణా సంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బీఎస్పీ ప్రభుత్వమే లక్ష్యంగా ముందుకు..

బీఎస్పీ ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి గువ్వల సాయిరాం కృష్ణ ముదిరాజ్

నవతెలంగాణ- నాగోల్



రాష్ట్రంలో బహుజన సమాజ పార్టీ జెండాను ఎగురవేసి బీఎస్పీ ప్రభుత్వమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని బీఎస్పీ ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి గువ్వల సాయి రామకృష్ణ అన్నారు. శనివారం నాగోలు డివిజన్‌లోని జైపూర్ కాలనీలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి బీఎస్పీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ లో లేని విధంగా బీఎస్పీ అన్ని బీసీ వర్గాలను కలుపుకొని 60 నుంచి 70 శాతం వరకు అసెంబ్లీలో పోటీ చేసేందుకు టికెట్లను కేటాయించిందని తెలిపారు. తనకు టికెట్ కేటాయించినందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర నాయకులకు కతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు తనను అసెంబ్లీకి పంపితే అన్ని వేళలో అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. అత్యధికంగా బహుజన సమాజం కలిగిన ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఒక బహుజన బిడ్డగా తనను ఆశీర్వదిస్తే బహుజనుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా ప్రతి మండలంలో ఒక ఇంటర్నేషనల్ స్కూలును, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఒక మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని, అదే విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులుగా మార్చుతామని తెలిపారు. పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా కన్వీనర్ దాసరి మాధవి , బీఎస్పీ నాయకులు వేముగంటి సంపత్, బండారి రవికుమార్ ,దాసరి వినయ్, కేఎల్ఎన్ చారి ,ప్రవీణ్ జె శశిధర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన : కాంగ్రెస్ మలక్ పేట్ అభ్యర్థి షేక్ అక్బర్



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

మలక్‌పేట్ నియోజకవర్గం ప్రజలు మార్పుకోరుకుంటున్నారని ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని కాంగ్రెస్ మలక్ పేట్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. శనివారం మూసారాంబాగ్ డివిజన్ లోని సంజీవయ్య నగర్, ఖాదర్ ఆస్పత్రి లైన్ , మూసారాంబాగ్ బస్తీ తదితర ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ మిలో ఒకడినై , మీ బిడ్డగా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే గా పోటీ పడుతున్నాని షేక్ అక్బర్‌ను ఆశీర్వదించాలని కోరారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మలక్ పేట్ లో ఎంఐఎం కు లబ్ది చేకూర్చేలా ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ , బీజేపీ లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. 15 ఏండ్లుగా మలక్ పేట్‌లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి నేటికి కనిపిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సంఘిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాలకష్ణ యాదవ్, పోలం రవీందర్ యాదవ్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేద్దాం.. సబితమ్మను గెలిపించుకుందాం : కార్పొరేటర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కారు గుర్తుకు ఓటు వేద్దాం, మంత్రి సబిత ఇంద్రారెడ్డిని గెలిపించు కుందాం అని కార్పొరేటర్ స్వప్న వెంకట్ అన్నారు. మంగళవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 4వ,19వ డివిజన్ అల్మాస్ గూడ గ్రామంలో 19వ డివిజన్ పరిధిలోని ఉన్న పలు కాలనీలలోమంత్రి సబిత ఇంద్రారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నాదర్ గుల్ మాజీ సర్పంచ్ ఎల్లల మమత సుదర్శన్ రెడ్డి, రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత శ్రీరాం రెడ్డిలు కాలనీ వాసులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. మంత్రి సబిత ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం జరిగిందన్నారు.ముఖ్యంగా నియోజక వర్గంలో ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం రోడ్లు, డ్రయినేజీలు విద్యుత్ దీపాలు మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీటి సౌకర్యంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు అమలు చేయడం జరిగిం దన్నారు. బీజేపీ ,కాంగ్రెస్ పార్టీల నాయకుల మాయ మాటలకు నమ్మి మోస పోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నాయ కులు కృష్ణ,వెంకటేష్ గౌడ్, వివిధ కాలనీ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అబి మాను లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పట్టణానికి మంత్రి మల్లారెడ్డి ఏం చేయలేదు

- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ- మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన సొంత ఆస్తులు పెంచుకున్నాడు తప్ప మేడ్చల్ కు ఏం చేయలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. శనివారం మేడ్చల్,గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం నుండి కెఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం మీదుగా గిర్మాపూర్ వరకు ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హయంలోనే రూ.45 కోట్ల మేడ్చల్ పట్టణానికి మిషన్ భగీరథ నీటిని తీసుకురావడం జరిగిందని అన్నారు. మంత్రి మల్లారెడ్డి హయాంలో గిర్మాపూర్, రాయిల్లపూర్ కు వెళ్ళే దారిలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు మొదలు పెట్టి పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేసి తన సొంత బిల్డింగ్ లో ప్రారంభిస్తానని చెప్పిన మంత్రి మల్లారెడ్డి మాటలు ఏమైనాయని ప్రశ్నించారు. పట్టణంలోని కోర్టు సముదాయంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. తుమ్మ చెరువును వాకింగ్ ట్రాక్ చేస్తానని చెప్పిన మంత్రి కొంత మంది మట్టిపోసి కబ్జాలకు పాల్పడుతూ ప్లాట్లు అమ్ముతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.మంత్రి మల్లారెడ్డికి భూకబ్జాలు తప్ప మరో పనిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మల్లారెడ్డి కళాశాల సిబ్బంది ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి ఫోన్ నెంబర్ లు సేకరించి ఫోన్ పే,గూగుల్ పే ద్వారా ఓటుకు రూ.10వేల నుండి రూ.15 వేల వరకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,జెడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ,మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చాపరాజు,సాయిపేట శ్రీనివాస్ యాదవ్, భవానీ రాఘవేందర్ గౌడ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సూరారం విశ్వకర్మ కాలనీలోని "స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ "లో దీపావళి వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. రంగురంగుల పూలు మరియు దీపాంతలతో వేదికను అలంకరించారు.రకరకాల బొమ్మలతో అందంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలకు స్కూల్ డైరెక్టర్ డి రాందాస్ ముఖ్యఅతిథిగా హాజరై దీపావళి పత్యేకతను వివరించారు.అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అరుణ స్వీట్ బాక్సులు అందజేశారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఘనంగా దీపావళి వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

చంపాపేట్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో శనివారం దీపావళి వేడుకలను ఘనం గా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులందరూ దీపాలను సంప్రదాయం పద్ధతిలో పెట్టి ఘనంగా నిర్వహించారు. ఏజీఎం హేమంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సి పాల్ రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి, బిందు, ఏట గీత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కే పురం డివిజన్ మార్గ దర్శి కాలనీలోని శ్రీ రామ్ కళాశాలలో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క ముగ్గులు వేసి పూలు పేర్చి దీపంతులు వెలిగించి పండుగ విశిష్ట తను తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ రమేష్, ప్రిన్సిపల్ శ్యామల, సిబ్బంది రవీంద్రం ,నాగమణి, రామేశ్వర్ రెడ్డి ,నాగ లత, హేమలత ,రామసుధ, రామసేష, వెంకన్న, రాజు, శ్వేత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

శెట్టిబలిజ వనభోజనానికి కె.యం. ప్రతాప్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

హెచ్ఎంటి కాలనీలో ఈనెల 19 ఆదివారం రోజు జరిగే, శెట్టిబలిజ వనభోజన మహెూత్సవ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా విచ్చేయమని, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు, కె.యం.ప్రతాప్‌ని ఆహ్వానించిన శెట్టిబలిజ యువజన సంఘం కుత్బుల్లాపూ ర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ , శెట్టిబలిజ యువజన సంఘం అధ్యక్షులు గండిబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెచ్చేటి సత్యనారాయణ, కోశాధికారి కట్టా సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు వాసంశెట్టి నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లా నాగేశ్వరరావు, కల్చరల్ సెక్రెటరీ మట్టపర్తి మధుసూదన్ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



- జనారాజ్యం పార్టీ అభ్యర్థి పానుగంటి రాజిరెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని జనారాజ్యం పార్టీ అభ్యర్థి పానుగంటి రాజిరెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరని ఇక్కడి ప్రజలు తనను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తాను సినిమా రంగంలో ఉన్నానని ఫిలిం డైరెక్టర్‌గా ఏడు సినిమాలు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసానన్నారు. ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో మల్కాజిగిరి నియోజకవర్గపు ప్రజలు గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టోనీ, లక్ష్మన చారి, ఆశీర్వాదం, సాయి గౌడ్, యోహాను తరితరులు పాల్గొన్నారు.

ఘనంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి జన్మదిన వేడుకలు

- జీవితాంతం ప్రజా సేవలో ఉంటా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



తన జీవితాంతం ప్రజా సేవలోనే ఉంటానాని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నా రెడ్డి అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సొంటి రెడ్డి పున్నారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం గాజులరామారం డివిజన్ పరిధి చిత్తరమ్మ దేవి నగర్ ప్రాంతంలో కుటుంబ సభ్యుల, కాంగ్రెస్ శ్రేణుల, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి కాంగ్రెస్ నేతలు హాజరై కేక్ కట్ చేయించి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోష్ణ శివారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ శ్రేణులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 50 మంది యువకులు రక్తదానం చేశారు. దీంతో పాటు ఎన్నికల హామీ ప్రచారంలో భాగంగా కూరగాయల వ్యాపారికి ఇచ్చిన మాట ప్రకారం తన వ్యాపార అభివృద్ధి కోసం కూరగాయల బండిని బహుకరించారు. ఈ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ తనను దీవించడానికి వచ్చినటువంటి పెద్దలకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చినటువంటి ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలి



- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడవ సారి కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావుని అఖండ మెజారిటీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్పొరేటర్ శనివారం డివిజన్ పరిధిలోని వసంత్ నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, కట్ట నరసింగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్ బీ డివిజన్ 6వ ఫేజ్‌లో ...

కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 6వ ఫేస్‌లో కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నారాయణరాజు, మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి, అసోసియేషన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ పదేళ్ల కాలంలో అందరం చాలా ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ కాలనీ ఫేజ్ 2 లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై 400 మంది బీఆర్ఎస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అంజయ్య నగర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కవితతో పాటు 400 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధినిచూసి, అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి యువకులు మహిళలు చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది నిధులు వెచ్చించి డివిజన్ల వారీగా అన్ని రంగాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో పరమేశ్వర్ రెడ్డి పాదయాత్ర

నవతెలంగాణ-కాప్రా



కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. మల్లాపూర్ డివిజన్‌లో పాదయాత్రగా వెళ్తు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. జనప్రియ టౌన్ షిప్ సహా పలు కాలనీల్లో ప్రజలను కలుస్తూ కాంగ్రెస్‌కు ఓటేయాల్సిన అవసరాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అనివార్యతను వివరించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అఖండ మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బాలాజీ నగర్ డివిజన్ లోని ఆంజనేయ నగర్, బాలాజీ నగర్, కేపీహెబీ రోడ్డు నెంబర్ 1, 3లలో వివిధ ప్రాంతాల్లో అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ నగర్ డివిజన్‌లో తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడేవారని, తెలంగాణ వచ్చిన తరువాత 24 గంటల విద్యుత్ మంచినీరు, సీసీ రోడ్డు వంటి మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో చేసి చూపించామని అన్నారు. తాను పోటీ చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ ఇప్పించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 12 2023 | www.navatelangana.com

నవాబ్ మహమ్మద్ అలం ఖాన్‌ను కలిసిన తలారి దినకరన్



నవతెలంగాణ - ముషీరాబాద్

నవాబుల వంశానికి చెందిన నవాబ్ మహమ్మద్ అలం ఖాన్‌ను యువ నాయకులు తలారి దినకరన్ తన నివా సంలో శనివారం మర్యా ద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

'మోసకారి కేసీఆర్‌ను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలి

- జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ద్రోహి, దగాకోరు, మోసకారి సీఎం కేసీఆర్ ను అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం, తెలంగాణ స్టేట్ బీసీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులతో కలసి కేసీఆర్ మోసాల చిట్టా 'ఒక కేసీఆర్ 100 అబద్ధాలు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఏనాడు సచివాలయానికి రాని ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తి ఆలసత్వంతో ప్రజలకు దూరమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కేసీఆర్ రూ.10 లక్షల అప్పు మిగిల్చాడన్నారు.కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు గంగపాలు చేశారని విమర్శించారు. భూస్వాములకు రైతుబంధు ఇచ్చి వేల కోట్ల రూపాయలు వృధా చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సొంత పార్టీ వారికే కేటాయించారని, 12 శాతం రిజర్వేషన్ అంటూ ముస్లింలను సీఎం కేసీఆర్ నిట్టనిలువునా ముంచారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ వేసి ఆటంకాలు సృష్టించారన్నారు.ధరణితో పేదల భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిం దన్నారు.బడ్జెట్ కేటా యించిన నిధులు కట్ చేయక విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిం దన్నారు. ఉద్యోగులకిచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో నిరసనలతో రోడ్డెక్కుతున్నారన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సంఘాలన్నీ కలసికట్టుగా రాష్ట్రమంతా ప్రచారాలు నిర్వహించి సీఎం కేసీఆర్ మోసాలను ప్రజలకు తెలియజేస్తామని, రాష్ట్రానికి ప్రమాదకరమైన బీఆర్ఎస్ పార్టీని ఓడించి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతామని ఆళ్ల రామకృష్ణ తెలిపారు.ఈ సమావేశంలో వేదిక నాయకలు ఎస్.వెంకటేశ్వరరావు, సిహెచ్. మురళీధర్ రావు, కిరణ్, లక్ష్మీ నరసయ్య, ప్రవీణ్ కుమార్, పివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కమీషన్ల ప్రభుత్వం

ఆత్మీయ సమ్మేళనంలో కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతుందని,ఈ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నల్లకుంట డివిజన్ శివం రోడ్డు హెూటల్ సురభి గ్రాండ్‌లో విద్యావంతులు, మేధావులతో ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కృష్ణ యాదవ్ మాట్లా డుతూ తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పించి అధిక ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు.రాజకీయాలకు అతీతంగా తాను నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు.గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని,కమిషన్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మండి పడ్డారు.అభివృద్ధి చేసే పార్టీ బిజెపి అని, ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై అమృత, నియోజకవర్గ కన్వీనర్ శ్యామ్ రాజ్,స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మధుసూదన్ యాదవ్, భువనగిరి సురేష్ యాదవ్, చుక్క జగన్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడల్లో నెంబర్‌వన్‌గా నిలిచిన విజ్ఞాన్ బో ట్రీస్కూల్'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 5వ ఎడిషన్ అద్భుతంగా ముగియడంతో పాటుగా డైనమిక్ సిటీ హైదరాబాద్ అత్యంత ఉత్సాహపూరితమైన గ్రాండ్ ఫినాలేను చూసింది.ఈ అద్భుతమైన పోటీలు దేశ క్రీడా దృశ్యం భవిష్యత్తును విప్లవాత్మకంగా మార్చడానికి ఏర్పాటు చేసిన అథ్లెటిక్ పరాక్రమాన్ని వెలికితీసింది. ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్‌లో తమ అత్యుత్తమ ప్రదర్శనను చేయటం ద్వారా హైదరాబాద్‌లోని "క్రీడలలో నంబర్ వన్ స్కూల్" బిరుదును 'విజ్ఞాన్ బో ట్రీ స్కూల్' (నిజాంపేట్) అందుకుంది. క్రీడల్లో నంబర్‌వన్ స్కూల్‌గా చేసిన అద్భుతమైన ప్రయాణం వారి అచంచలమైన అంకితభావం, దృఢత్వానికి నిదర్శనం.ఆ జట్టు 14 స్వర్ణాలు, 17 రజతాలు, 20 కాంస్య పతకాలతో అద్భుతమైన 216 పాయింట్లతో ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.ఈ అత్యద్భుతమైన సాఫల్యం క్రీడల రంగంలో భవిష్యత్ ఛాంపియన్‌లను కనుగొనడంలో పాఠశాల నిబద్ధతను పెంచు తుంది.సన్‌ఫ్లవర్ వేద పాఠశాల 179 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది, ఇక్కడ క్రీడాకారులు 11 బంగారు పతకాలతో పాటుగా 21 రజతాలు, 9 కాంస్య పతకాలను కైవసం చేసుకోగా, ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ 173 పాయిం ట్లతో 17 బంగారు, 11 రజతాలు, 20 కాంస్య పతకాలు కైవసం చేసుకుని మూడో స్థానంలో నిలిచింది. ముగింపు వేడుకలో హైదరాబాద్ స్పోర్ట్స్ ఆర్గనై జేషన్, ఎస్ జి ఎఫ్ఐ నేషనల్ షుటింగ్ కోచ్, స్పోర్ట్స్ డైరెక్టర్ సయ్యద్ అబ్రార్ హుస్సేన్ ఇమిత్యాజ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లు హైదరాబాద్‌లోని 27,000 కంటే ఎక్కువ మంది యువ క్రీడాకారులపై అద్భుతమైన ప్రభావం చూపాయని, స్కోర్ బోర్డులకు మించి, ఎస్ఎఫ్ఏ వారి అథ్లెటిక్ నైపుణ్యాలను మాత్రమే మెరుగు పరచటం కాకుండా , క్రీడల ద్వారా వారి క్యారెక్టర్‌ను తీర్చిదిద్దుతుందన్నారు.



అభివృద్ధికే పట్టం కట్టండి : దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అభివృద్ధికే పట్టం కట్టండి అభివృద్ధికి అడ్డుకాలు వేసేవారికి కాదని ఖైరతాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. స్వరాష్ట్రంలోనే సౌభాగ్యాలు అందించే సీఎం కేసీఆర్ పాలన కావాలా ఢిల్లీ చుట్టూ తిరిగి అభివృద్ధి సంక్షేమాలను అడ్డుకునే పాలన కావాలా మీరే తేల్చు కోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అలాగే నియోజక వర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ పాల్గొన్న సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ ఉద్యమ నాయకులు ఉద్యమాల పార్టీకి మద్దతు ఇచ్చి స్వరాష్ట్ర పాలనను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్ నాయకత్వాన్ని బలపరుస్తు ప్రచారం నిర్వహించారు.

మాదిగ జాతిని బీజేపీకి తాకట్టుపెట్టిన మందకృష్ణ మాదిగ

- బీజేపీ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు
- మందకృష్ణ మాదిగ వెంకయ్యనాయుడు కాళ్లు పట్టుకున్నా సమస్య పరిష్కారం కాలే
- రాష్ట్ర దళిత సంఘాల ఐక్యవేదిక ఆరోపణ



నవతెలంగాణ-అంబర్‌పేట

మాదిగ జాతిని మందకృష్ణ మాదిగ బీజేపీకి తాకట్టు పెట్టారని రాష్ట్ర దళిత సంఘాల ఐక్య వేదిక ఆరోపించింది. ఈ మేరకు దళిత సంఘాల వేదిక అధ్యక్షుడు పులిజాల గెల్వయ్య, ఉపాధ్యక్షుడు ఆర్ కె బాబు,గాలపల్లి శంకర్,జిల్లా ఉపాధ్యక్షుడు రెడపాక రాము, ఉపాధ్యక్షుడు జాకీ,సహాయ కార్యదర్శి మేడి ప్రసాద్,భీష్మ దేవ్ పాండురంగ, క్రాంతి సతీష్ తదితరులు తిలక్ నగర్ కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీ ని తీసుకువచ్చి సభను ఏర్పాటు చేయడం తగదన్నారు. మోడీ సభను వ్యతిరేకిస్తున్నామని అన్నారు.నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ మాటలను ఎవరు కూడా నమ్మొద్దన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందనే ఉద్దేశంతో ఎంఆర్ పీఎస్‌ను ఏర్పాటు చేస్తే అన్ని దళిత సంఘాలు మద్దతు తెలి పాయని గుర్తు చేశారు. అన్ని పార్టీలు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి దళితులను మోసం చేస్తున్నాయని మండి పడ్డారు. మోసంలో భాగం గానే నరేంద్ర మోడీ సభను పెట్టారని తెలిపారు. రాష్ట్రం లో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానం చేసి పార్ల మెంట్ పంపించడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పుడు సభకు వచ్చి అతి దగ్గరలో మీ సమస్య పరిష్కారం ఉందని చెప్పడం అబద్ధం అన్నారు.నరేంద్ర మోడీ దళితులకు ఏమి చేయలేని పేర్కొన్నారు. దళిత బాగోగులు చూస్తున్నది చేస్తున్నది తెలం గాణ తెలంగాణ ప్రభుత్వమని, రాష్ట్రంలో ప్రతి దళిత బిడ్డ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి గెలుపులో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఈటలను కలిసిన కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్ శనివారం బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మెన్ ఈటల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు బీజేపీ తర ఫున అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. అందరి సహకారంతో ఈ సారి కంటో న్మెంట్‌లో కాషాయం జెండా ను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



డిప్యూటీ మేయర్ మోత శ్రీలతరెడ్డినీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె ప్రదీప్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

జోరందుకున్న కాంగ్రెస్



- కబ్జాల మల్లారెడ్డికి.. మేడ్చల్ అంతటా వ్యతిరేక పవనాలే
- ప్రజల సొమ్ము దోచుకున్న మల్లారెడ్డిని సాగనంపుతాం
- ప్రజల చూపు... హస్తం పార్టీ వైపు
- కార్పొరేషన్ అధ్యక్షుడు మల్లెపూలు శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేద ప్రజల భూములు గుంజుకున్న మల్లారెడ్డిని ప్రజలు ఇంటికే సాగనంపుతారని, జవహర్ నగర్ అంతటా కాంగ్రెస్ నినాదమే వినిపిస్తుందని, ప్రజలు బీఆర్ఎస్ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ జవహర్‌నగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు మల్లెపూలు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 200 మంది స్థానిక కాంగ్రెస్ పార్టీ ధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి న అభివృద్ధే కనిపిస్తున్నదని, మల్లారెడ్డి ఎంతసేపు కబ్జాల పైనే దృష్టంతా ఉండేదని పేదల గోస పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపే చూస్తున్నారని, సోనియమ్మ రాజ్యం వస్తుందని, పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. తెలంగాణ ఇచ్చినకాంగ్రెస్ ను ప్రజలు ఆదరిస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. దయాకరాచారి, శేఖర్, భాస్కర్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి గెలుపు కోసం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని సీనియర్ కొలను శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఎన్ఎంసి ఎన్ఎంసి యూత్ కాంగ్రెస్ నాయకులు కే ప్రవీణ్ తెలిపారు. శనివారం వివిధ డివిజన్ల సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పని చేయనున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో చేరారు. ఎన్ఎంసి 21 డివిజన్ సాయి నగర్ కి చెందిన శ్రీనివాస్ చారి, అస్గర్, గౌస్ పాషా, శ్రీను, నెల్థర్ రెడ్డి, రవి, యాదయ్య, మీటూ, కళ్యాణ్, రమేష్, జంగీర్, రౌఫ్, సులేమాన్, లాల్ బాద్షా, అన్సార్, రెహమాన్, సంశుద్దీన్ తో పాటు 300 మంది చేరారు. నవతెలంగాణ-దుండిగల్



ప్రజా ఆశీర్వాద సమావేశం

నవతెలంగాణ-దుండిగల్

కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి నేతృత్వంలో శనివారం ప్రగతి నగర్ పరిధిలోని పంచవటి అపార్ట్మెంట్స్‌లో ప్రజా ఆశీర్వాద సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , ప్రజాప్రతి నిధులతో పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు,మహిళలు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి భారతీయ సంస్కృతికి ఆది పురుషుడు



- ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

బోయ జాతిలో జన్మించి రామాయణ మహా కావ్య రచన చేసిన వాల్మీకి భారతీయ సంస్కృతికి ఆది పురుషుడు అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. నాడు కుల ప్రాధాన్యత కాక పాండిత్య ప్రతిభ కే గుర్తింపు అని అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణ లో వాల్మీకి జయంతి ని సామాజిక కార్యకర్త కళా పోషకులు వీ. డీ.రాజ గోపాల్ నిర్వహణలో సంగీత, సాహిత్యనాటక సమ్మిళితంగా జరిగింది. శరత్ చంద్ర రామాయణ ఆధారిత నేపథ్యంలో సినీ పాటలను సహా గాయకులతో కలసి ఆలపించారు. రత్న శ్రీ చింతామణి గా సాంబిరెడ్డి భవానీ శంకరం గా చింతామణి నాటకంలోని చింతామణి భవానీ ల సంభాషణల దృశ్యాన్ని ప్రదర్శించారు. వాల్మీకి గురించిన విశేషాలు పై జరిగిన కవి సమ్మేళనం వైవిధ్య భరితంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పలువురు స్వీయ కవిత లను చదివారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ రామాయణం ఆది కావ్యం అనీ.. భారతీయ ఆధ్యాత్మిక సాంస్కృతిక నైతిక విలువల సంపద అని అన్నారు. అట్టి మహా కావ్య రచన చేసిన వాల్మీకి జయంతి ప్రతి ఏటా ముందు తరాలు విస్మరించి కుండా ఉండేందుకు చేయలని కోరారు. వాల్మీకి ఏ ఒక్క జాతి ప్రతినిధి కాదనీ భారతీయ సంస్కృతి కి మూలమని పేర్కొన్నారు ఈ సందర్భంగా విబ్బిన రంగాలకు చెందిన ప్రముఖుల సత్కారం రాజ గోపాల్ సారథ్యం లో జరిగింది. సంస్థ ప్రతనిధులు డాక్టర్ వీ.ఎస్.రావు, తలారి శంకర్,రవీంద్ర బాబు పాల్గొన్నారు

మార్పు కోరుకుంటున్న ప్రజలు: మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-శామీర్ పేట



ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. జిల్లా తుం కుంట మున్సిపాలిటీ కేంద్రంలోని తుంకుంటకు చెందిన మాజీ వార్డు సభ్యులు తుంకుంట లింగం గౌడ్ , గోమాషీపేట రాము యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాయకులు మల్లేష్, మహేష్ లు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాజపుత్ పూజాభరత్ సింగ్, మున్సిపల్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ప్రచార కమిటీ అధ్యక్షుడు చిర్రాబోయిన రాంచందర్ యాదవ్, శామీర్ పేట ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సరసం అశోక్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ గౌడ్, లక్ష్మారెడ్డి, దేవరశెట్టి రాజు , శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా జరిగింది . సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,బీసీ సెల్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ ముదిరాజ్,జాయింట్ సెక్రటరీ దండుగుల స్వామి,33వ డివిజన్ ప్రెసిడెంట్ ముత్యాలు, రాజీవ్ గాంధీ నగర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల సభ్యులు ,16వ డివిజన్ ప్రెసిడెంట్ ఖాదరయ్య,విష్ణు ఎర్రోళ్ల, చౌడయ్య,ఎర్రోళ్ల యేసు,సుబ్బమ్మ,శ్రీనివాస్,హరీష్, లక్ష్మణ్ ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



కాంగ్రెస్ విజయం ఖాయం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావటం ఖాయమని బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నార్సిహ్మా రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 21వ డివిజన్ లోని శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు ఆకరిషితులై బిఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గట్టు బాలకృష్ణ, గండికోట యాదయ్య, సుధాకర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడైన సామ రంగారెడ్డిని గెలిపించండి



- కార్పొరేటర్ లచ్చిరెడ్డి

నవతెలంగాణ- వనస్థలిపురం

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డిలు శనివారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ



ప్రజా వ్యతరేక ప్రభుత్వాన్ని సాగనంపాలి

- అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ప్రజలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సాగనంపాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీ రాములు యాదవ్ అన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న అల్మాస్ గూడ గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్టు తెలిపారు.బడంగ్ పేట కార్పొరేషన్ నుండి వసూలు చేసే ఇంటి పన్నులు, నల్లా బిల్లులు ఎక్కువ... అభివద్ధి తక్కువన్నారు. కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్ గూడలో పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ, కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ ఇద్దరూ.. వలస వచ్చారని, భవిష్యత్తులో ఏ పార్టీకి వెళ్తారో చెప్పలేమని విఅన్నారు..మన పన్నుల డబ్బులు గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకు తరలిస్తుంటే మంత్రి సబితా ఇంద్రారెడ్డి నోరు మెదపటం లేదన్నారు. అల్మాస్ గూడలో చెరువులు, పార్కులు కబ్జా చేసింది సబితమ్మ అనుచరులేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ ఐలయ్య యాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి,గడ్డం లక్ష్మారెడ్డి,దడిగ శంకర్, రాష్ట్ర నాయకులు శూరకర్ణారెడ్డి, నాయకులు శివారెడ్డి, జంగారెడ్డి, జంగాచారి, శశిధర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ - ఎల్బీనగర్



నాగోల్ డివిజన్ స్నేహపురి కాలనీలో శనివారం సీనియర్ సిటిజన్ ఫోరమ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు జ్ఞానం కుమార్, స్నేహపూరి కాలనీ అధ్యక్షులు అనంత్తుల మధుసూదన్ రెడ్డి, న్యూ నాగోల్ కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీజేపీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు గీతా రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు రాజేష్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి సంపూర్ణ మద్దత్తు తెలిపారు. నాగోల్ కార్పొరేటర్ పవన్ కుమార్ ఎప్పుడు అందు బాటులో వుండే వ్యక్తి అని కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించే మంచి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ సామ రంగారెడ్డిని అసెంబ్లీలో అడుగు పెడితే అభివద్ధి ఊరకలేస్తుంది అన్నారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ పెద్దల ప్రేమకు ధన్యుడని,మీ గౌరవాన్ని రెట్టింపు చేసే పెద్ద కొడుకుగా మీ గుండెల్లో ఉంటాను అని ఏ సమస్యలు వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. సుదీర్ రెడ్డిని కలవాలి అంటే బీఆర్ఎస్ కార్యకర్తలకే సాధ్యం కాదన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి కూడా దొరకడు చిక్కడు సినిమా లాగా ఉంటాడన్నారు. ఆయన్ని కలవాలి అంటే అయితే జూబ్లీహిల్స్ లేకుంటే ఢిల్లీ వెళ్లాలి అన్నారు.



బీజేపీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

చైతన్యపురి డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో బీజేపీ ఎల్‌బీ నగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు కోసం స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఇంటింటి కి ప్రచారం నిర్వహించారు. అభివద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, గంప భాగ్యశ్రీ , వేణు గోపాల్ చారీ , అల్లపు రవి , సాయి నితిన్ తదితరులు పాల్గొన్నారు.